http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

శుక్రవారం 15 నవంబర్ 2024

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad






రైతులను నష్టపెట్టాలన్నది

## తమ ప్రభుత్వ ఉద్దేశం కాదు

- రాజకీయ నాయకులు, ప్రజలపై దాడి జరిగితే ప్రభుత్వం ఉపేక్షించదు
- బీఆర్ఎస్ నేతలు అలా చేస్తే తీవ్ర పరిణామాలు
- వికారాబాద్ జిల్లాకు ఫస్ట్ మేజిస్ట్రేట్‌గా ఉన్న కలెక్టర్‌పైనే హత్యాయత్నం చేయడానికి కుట్ర పన్నారు
- మంత్రి పొంగులేటి మాస్ వార్నింగ్

హైదరాబాద్

రైతులను నష్టపెట్టాలన్నది తమ ప్రభుత్వ ఉద్దేశం కాదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. వారి సమస్యలను వినడానికి, పరిష్కరించడానికి ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగానే ఉంటుందని తెలిపారు. రైతుల ముసుగులో అధికారులను చంపే ప్రయత్నం చేయడం మంచి పద్ధతి కాదని అన్నారు. లగచర్ల సంఘటను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంటుందని అన్నారు. ఈ రోజు అధికారులపై దాడి జరిగినట్లుగానే ..రేపు రాజకీయ నాయకులు, ప్రజలపై దాడి జరిగితే ప్రభుత్వం ఉపేక్షించదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. గురువారం గాంధీభవన్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. - మిగతా3లో

గత పాలనలోనే విద్యారంగం

# నిర్లక్ష్యం



- "విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టకపోతే ఊచలు లెక్కించాల్సి వస్తుంది"
- వచ్చే ఏడాదిలో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు అందుబాటులోకి తెస్తాం
- బడ్జెట్‌లో 7 శాతంపైగా నిధులు విద్యాశాఖకు కేటాయించాం
- పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో విద్యారంగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది
- రాజకీయాల్లో యువతరం ఉండాల్సిన అవసరం ఎంతో ఉంది
- తల్లిదండ్రులకు, చుట్టుపక్కలవారికి కులగణనపై అవగాహన కల్పించాలి

హైదరాబాద్

ప్రజాప్రభుత్వం విద్యకు ఎనలేని ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టకపోతే, ఊచలు లెక్కించాల్సి వస్తుందని హెచ్చరించారు. కులగణనపై అపోహలు తొలగించే బాధ్యత విద్యార్థులదేన్న సీఎం రేవంత్ రెడ్డి, సంక్షేమ పథకాలు పెంచడానికే సమగ్ర సర్వే చేస్తున్నామని పునరుద్ఘాటించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో విద్యారంగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని సీఎం రేవంత్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకలకు హాజరయ్యారు. తాము అధికారంలో వచ్చాక విద్యాశాఖను బలోపేతం చేసే దిశగా అధిక నిధులు కేటాయించామని వివరించారు. అన్ని విశ్వవిద్యాలయాలకు వీసీల నియామకంతో పాటు దేశంలో తొలిసారి - మిగతా3లో

వామ్మో.. మరింత విషమంగా

## ఢిల్లీ వాయు కాలుష్యం

- ఏ స్థాయికి చేరిందంటే..
- రాజధానిలో మాత్రం ఏకంగా 500 స్థాయికి దగ్గరవుతుంది
- వాహనాల నుంచి వెలువడే పొగ కాలుష్యానికి ప్రధాన కారణం
- గాలి నాణ్యత మళ్లీ 'తీవ్ర' స్థాయికి చేరుకోవడంతో స్థానికులు భయాందోళన

## అన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పా

- తనకు తెలిసిన అధికారి కాబట్టి నేను గతంలో అడిషనల్ ఎస్పీ తిరుపతన్నతో మాట్లాడాను.
- చిరుమర్తి లింగయ్య కీలక విషయాలు వెల్లడి..
- పోలీసుల ఎదుట హాజరైన బీఆర్ఎస్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య
- ఫోన్ ట్యాపింగ్ కేసులో ఫోరెన్సిక్ నివేదిక
- చిరుమర్తి లింగయ్యకు నోటీసులు పంపిన పోలీసులు
- జూబ్లీహిల్స్ ఏసీపీ కార్యాలయంలో విచారణ



హైదరాబాద్

ఫోన్ ట్యాపింగ్ కేసులో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య విచారణ ముగిసింది. తిరుపతన్నతో మాట్లాడిన ఫోన్ కాల్స్‌పై హైదరాబాద్ జూబ్లీహిల్స్ పోలీసులు మాజీ ఎమ్మెల్యేను విచారించారు. ప్రస్తుత నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం - మిగతా3లో



కాంగ్రెస్, బీఆర్ఎస్ మాపై

## తప్పుడు ఆరోపణలు

- మిడి మిడి జ్ఞానంతో సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు: కిషన్ రెడ్డి
- తెలంగాణ అభివృద్ధికి వ్యతిరేకంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు వ్యవహరిస్తున్నాయి
- ప్రధాని మోదీ తెలంగాణకు వచ్చి ప్రాజెక్టులు ప్రారంభించడానికి వస్తే బయటకు రాని కేసీఆర్, కేటీఆర్‌కు మాట్లాడే అర్హత లేదు
- కలెక్టర్ మీద దాడి తప్పు అని.. కానీ గ్రామస్తులపై అక్రమ కేసులు పెట్టడం కూడా సరికాదు
- గవర్నర్ సరైన సమయంలో నిర్ణయం

పథకం ప్రకారమే

# లగచర్ల దాడి

- లగచర్ల దాడి కేసులో షాకింగ్ విషయాలు బయటపెట్టిన పట్నం నరేందర్‌రెడ్డి
- టీఐఐసీ కోసం భూమి కోల్పోయే బాధితులే అధికారులపై దాడి చేశారు.
- ఒక్కటొక్కటిగా వెలుగులోకి సాక్ష్యాలు
- కేటీఆర్‌తో నరేందర్ రెడ్డి పలుమార్లు ఫోన్ చేసి మాట్లాడినట్లు పోలీసులు గుర్తించారు
- కాల్ డేటాతో పాటు.. ఇద్దరి మధ్య సంభాషణలకు సంబంధించి కాల్ రికార్డులు స్వాధీనం



వికారాబాద్

తెలంగాణలో సంచలనం సృష్టించిన లగచర్లలో ప్రభుత్వాధికారులపై దాడి కేసు కీలక మలుపు చోటు చేసుకుంది. లగచర్లలో ప్రభుత్వాధికారులపై దాడి కేసులో అరెస్టైన మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి తెలంగాణ హైకోర్టులో ఇవాళ(గురువారం) బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. బొమ రాస్‌పేట్ స్టేషన్‌లో నమోదైన కేసుతో తనకు ఎలాంటి సంబంధం లేదని రిమాండ్ రిపోర్టులో పట్నం నరేందర్‌రెడ్డి తెలిపారు. టీఐఐసీ కోసం భూమి కోల్పోయే బాధితులే అధికారులపై దాడి చేశారని చెప్పారు. ఈ విషయాన్ని సరిగా పరిశీలించకుండానే కిందికోర్టు తనను పోలీసు కస్టడీకి పంపిందని అన్నారు. ఈ ఘటనతో తనకు సంబంధం ఉన్నట్లు ఎలాంటి - మిగతా3లో



## విచారణకు స్వీకరించలేం

- వాట్సాప్‌ను బ్యాన్ చేయాలంటూ పిల్..
- తిరస్కరించిన సుప్రీం కోర్టు
- దేశ ప్రయోజనాలకు, భద్రతకు ఈ యాప్ ముప్పుగా మారిందని ఆరోపణ
- ఐటీ చట్టం - 2021 మార్గదర్శకాలకు కట్టుబడని వాట్సాప్‌పై నిషేధం విధించాలని పిటిషన్



2028లోనూ అమెరికా

## అధ్యక్ష రేసులో ఉంటా

- రెండోసారి ఇంకా బాధ్యతలే చేపట్టలేదు.. అప్పుడే మూడోసారి పోటీకి ట్రంప్ సై
- మీరు వద్దంటే మరోసారి అధ్యక్ష పదవికి పోటీ పడబోనన్న ట్రంప్
- మూడోసారి అధ్యక్ష పదవి చేపట్టాలంటే రాజ్యాంగ సవరణ తప్పనిసరి



## ఉద్యోగ పరీక్షల షెడ్యూల్‌పై విద్యార్థులు నిరసన

- ఒకే రోజు, ఒకే షిఫ్ట్‌లో నిర్వహించాలని డిమాండ్
- పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యాలయం వద్ద భారీ స్థాయిలో నిరసన
- అభ్యర్థుల ప్రయోజనంతోపాటు, అవకతవకలకు అవకాశం లేని కేంద్రాల్లో ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహిస్తామని కమిషన్ వెల్లడి
- మరోవైపు కమిషన్ కార్యాలయం వద్ద విధ్వంసానికి పాల్పడిన 12 మందిపై పోలీసులు కేసు నమోదు


# ప్రజల నెత్తిన భారం..

## నీటి బిల్లులపై గ్రీన్ సెస్ విధించనున్న కాంగ్రెస్ సర్కారు..!

ప్రజలపై భారం మోపేందుకు కాంగ్రెస్ సర్కారు సిద్ధమవుతున్నది. నీటి బిల్లులపై గ్రీన్ సెస్ విధించేందుకు ఏర్పాట్లు చేస్తున్నది. ఇందుకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కర్ణాటక అటవీశాఖ మంత్రి ఈశ్వర్ బీ ఖండే ఆ శాఖ అదనపు ప్రధాన కార్యదర్శిని ఆదేశించారు. పర్యావరణ పరంగా ఎంతో ప్రాధాన్యం ఉన్న పశ్చిమ కనుమలను సెస్ ద్వారా వచ్చే సొత్తుతో అభివృద్ధి చేయనున్నట్లు పేర్కొన్నారు. పట్టణాలు, నగరాల్లో నీటి బిల్లులపై రూ.2 నుంచి రూ.3 వరకు గ్రీన్ సెస్ విధించే విధంగా ఏడురోజుల్లో ప్రతిపాదనలను సమర్పించాలని కర్ణాటక అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ఈశ్వర్ ఆ శాఖ అదనపు ప్రధాన కార్యదర్శికి రాసిన లేఖలో ఆదేశించారు. పశ్చిమ కనుమలను కాపాడేందుకు గ్రీన్ సెస్‌తో నిధిని సృష్టించనున్నట్లు పేర్కొన్నారు.

పశ్చిమ కనుమలు..

పశ్చిమ కనుమలు గుజరాత్ నుంచి ప్రారంభమై.. మహారాష్ట్ర, కర్ణాటక, గోవా, కేరళ మీదుగా తమిళనాడులోని కన్యాకుమారి వరకు 1600 కిలోమీటర్ల పొడవునా విస్తరించి ఉన్నాయి. దేశ జనాభాలో దాదాపు 24.5 కోట్ల జనాభాకు నీటివనరులను ఈ పశ్చిమ కనుమలు అందిస్తుంటాయి. కృష్ణా, గోదావరి, కావేరి నదులతో పాటు తుంగ, భద్ర, భీమా, మలప్రభ, ఘటప్రభ,




హేమావతి, కాబిని తదితర ఉప నదులకు పుట్టినిల్లు. అంతరించే ముప్పును ఎదుర్కొంటున్న జీవజాతుల జాబితాలో ఉన్న 325 జీవజాతులు ఈ పశ్చిమకనుమల్లో ఉన్నాయి. ఎంతో జీవవైవిధ్యానికి, పర్యావరణ అద్భుతాలకు పశ్చిమ కనుమలు ఆలవాలంగా నిలుస్తున్నాయి.

# వామ్మో.. మరింత విషమంగా ఢిల్లీ వాయు కాలుష్యం

దేశ రాజధాని ఢిల్లీలో గాలి నాణ్యత రోజురోజుకు దిగజారుతుంది. మానవ శరీరానికి 0-50 మధ్య ఉండాల్సిన రాజధానిలో మాత్రం ఏకంగా 500 స్థాయికి దగ్గరవుతుంది. తాజాగా సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ప్రకారం నేడు ఆనంద్ విహార్‌లో 473, అలీపూర్‌లో 424, ఆయా నగర్‌లో 424, అశోక్ విహార్‌లో 471, ఎయిర్‌పోర్ట్‌లో 436గా ఉంది. దీంతోపాటు చాందినీ చౌక్‌లో 405, ద్వారకా సెక్టార్‌లో 457, జహంగీర్‌పురి జేఎన్ఎస్‌లో 470, జెఎన్ఎస్‌లో 412, నరేలాలో 440, నెహ్రూ నగర్‌లో 462గా నమోదైంది.

**అనేక ప్రాంతాల్లో**

దీన్ని బట్టి ఢిల్లీలో గాలి నాణ్యత ఎంత ప్రాణాంతక స్థాయికి చేరుకుందో అర్థం చేసుకోవచ్చు. ఈ క్రమంలో గురువారం ఉదయం ఆయా ప్రాంతాల్లో దట్టమైన పొగమంచు కమ్ముకుంది. గాలి నాణ్యత మళ్లీ 'తీవ్ర' స్థాయికి చేరుకోవడంతో స్థానికులు భయాందోళన చెందుతున్నారు. శ్వాసకోశ రోగులకు ఢిల్లీ గాలి మరింత ఇబ్బందిగా మారింది. ఢిల్లీలోని అనేక ప్రాంతాల్లో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 400 దాటడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.

**వరుసగా 14 రోజులు**

గురువారం ఉదయం పట్‌పర్‌గంజ్‌లో 472, ఓఖ్లా ఫేజ్ 2లో 441, పంజాబీ బాగ్‌లో 459, ఆర్‌కే పురంలో 457, పూసాలో 408, రోహిణిలో 453, షాదీపూర్‌లో 430, వజీర్‌పూర్‌లో 467, సోనియా విహార్‌లో 448, సోనియా విహార్‌లో 448గా ఉంది. %జూజదీ% ప్రకారం తీవ్రమైన గాలి నాణ్యత సూచిక 401-500 ఆరోగ్యకరమైన వ్యక్తులలో కూడా శ్వాసకోశ సమస్యలను కలిగిస్తుందని హెచ్చరించారు. ఢిల్లీ గాలిలో ప్రధాన కాలుష్య కారకాలు %ూవీ% 2.5 నుంచి %ూవీ% 10 స్థాయిల వరకు చాలా ఎక్కువగా ఉన్నాయి. మంగళవారం సాయంత్రం వరకు వరుసగా 14 రోజుల పాటు గాలి నాణ్యత 'చాలా పేలవమైన' కేటగిరీలో ఉంది.

ప్రధాన కారణం

ఢిల్లీ కాలుష్యానికి ప్రధాన కారణం వాహనాల నుంచి వెలువడే పొగ అని చెబుతున్నారు. ఇది ఢిల్లీలో దాదాపు 13.3%గా



ఉంది. మరోవైపు పొరుగు రాష్ట్రాలలో పంట తర్వాత వరి కుప్పలు తగులబెట్టడం వంటి వాటి వాళ్ల కూడా పరిస్థితి మరింత దిగజారింది. దీని ఫలితంగా నగరంలో దట్టమైన పొగమంచు కమ్ముకుంది. ఈరోజు కూడా ఢిల్లీలో పొగమంచు కురిసే అవకాశం ఉంది. దీంతోపాటు గాలి వేగం తక్కువగా ఉండడం వల్ల కాలుష్య స్థాయి తగ్గడం లేదని అంటున్నారు. వాతావరణ శాఖ ప్రకారం హిమాలయ ప్రాంతంలో క్రియాశీల పశ్చిమ డిస్ట్రబెన్స్ కూడా ఈ పరిస్థితికి కారణమైందని నిపుణులు చెబుతున్నారు. దీంతో గాలి దిశ పశ్చిమం నుంచి తూర్పుగా మారిందన్నారు.

**12 గంటలకు కనిపించని రోడ్లు**

**న్యూఢిల్లీ :** దేశ రాజధాని ఢిల్లీ నగరంలో వాతావరణం రోజు రోజుకూ అధ్వానంగా మారుతోంది. గాలి నాణ్యత పడిపోతోంది. చలికాలం నేపథ్యంలో వాయు కాలుష్యం పెరిగింది. మరోవైపు పొరుగ రాష్ట్రాల నుంచి వస్తున్న పొగ రాజధానిని కమ్మేస్తోంది. తాజాగా బుధవారం అత్యంత అధ్వాన స్థాయికి గాలి నాణ్యత పడిపోయింది. ఏక్యూఐ 400 కన్నా ఎక్కువగా నమోదైందని కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి తెలిపింది. గుర్‌గ్రామ్, నోయిడాలోనూ వాతావరణం అధ్వానంగా మారింది. దట్టమైన పొగ కారణంగా గాలి నాణ్యత పడిపోయింది.వాయి కాలుష్యం, దట్టమైన పొగ కారణంగా ఉదయం 12 గంటలకు కూడా ఢిల్లీలో రోడ్లు కనిపించడం లేదు. వాహనదారులు లైట్లు వేసుకునే వెళ్తున్నారు. ఇక పొగ కారణంగా విమానాలు కూడా టేకాఫ్ అయ్యే పరిస్థితి లేదు. దీంతో విమానాల రాకపోకలకు అంతరాకం కలుగుతోంది. ఆలస్యంగా నడుస్తున్నాయి. ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం దేశ రాజధానికి వెళ్లే కొన్ని విమానాలను దారి మళ్లించింది. భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ప్రకారం, ఉదయం 5.30 గంటలకు చాలాదట్టమైన పొగమంచు ఏర్పడటం ప్రారంభించింది, ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ (ఏక్యూఐ) మంగళవారం సాయంత్రం 316 నుంచి బుధవారం ఉదయం 370కి దిగజారింది. రాజధాని ప్రాంతంలోని అనేక ప్రాంతాలలో 300 కంటే ఎక్కువ నమోదైంది.సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ డేటా ప్రకారం, అయా నగర్, ఆనంద్ విహార్, ఢిల్లీ యూనివర్శిటీ నార్త్ క్యాంపస్‌లు బుధవారం నాడు 400 కంటే ఎక్కువ గాలి నాణ్యతతో నగరంలో అధ్వాన్నమైన గాలి నాణ్యతను నమోదు చేశాయి. ఇది తీవ్రమైన కేటగిరీ కిందకు వస్తుంది. ఏక్యూఐ 300 కంటే ఎక్కువ ఉన్న ఇతర ప్రాంతాలలో ఆనంద్ విహార్, ఏక్యూఐ 396, జహంగీర్‌పురి, 389, ఐఎఐ ఎయిర్‌పోర్ట్ 368లో నమోదు చేసింది.ఇక నోయిడా, గురుగ్రామ్‌లోనూ బుధవారం గాలి నాణ్యత పడిపోయింది. పొరుగున ఉన్న పంజాబ్, హరియాణా రాష్ట్రాల నుంచి వస్తున్న దట్టమైన పొగ కారణంగా వాతావరణంలో మార్పులు జరుగుతున్నాయి. ఉష్ణోగ్రతలు సాధారణంగా నమోదవుతున్నా గాలి నాణ్యత దెబ్బతింటోంది. పొగ మంచు కారణంగా బుధవారం నోయిడా, గుర్‌గ్రామ్ ప్రజలు కూడా ఇబ్బంది పడుతున్నారు. రెండు నగరాల్లో ఏక్యూఐ 260కిపైనే నమోదైంది. ఇది వృద్ధులు, పిల్లలకు ఇబ్బందిగా మారింది. శ్వాస కోస సమస్యలు తలెత్తుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక ఢిల్లీలో అయితే ఊపిరి తీసుకోవడం కూడా కష్టంగా మారింది. చిన్న పిల్లలు, వృద్ధులు బయటకు రావొద్దని వాతావరణ శాఖ సూచిస్తోంది.

# పాకిస్తాన్‌లో పెట్రో బాంబు

**లాహోర్ :** పాకిస్థాన్ ద్రవ్యోల్బణం బంధంలోకి జారిపోతున్నట్లు కనిపిస్తోంది. ఇది అక్కడ ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తుంది. మరికొద్ది రోజుల్లో పెట్రోల్, హైస్పీడ్ డీజిల్ (హెచ్ఎస్‌డి) ధరలు మళ్లీ పెరిగే అవకాశం ఉందని పాక్ మీడియా ఇటీవల పేర్కొంది. అంతర్జాతీయ మార్కెట్‌లో ధరలు పెరగడం, పెట్రోల్‌పై దిగుమతి ప్రీమియం కారణంగా లీటరుకు రూ.4 నుంచి రూ.5 వరకు ధరలు పెరిగే అవకాశం ఉంది. అంతర్జాతీయ మార్కెట్‌లో పెట్రోల్, హెచ్ఎస్‌డి ధరలు బ్యారెల్‌కు సుమారు 1.7డాలర్లు, 4.4డాలర్ల మేర పెరిగాయి. ఇది కాకుండా, పెట్రోల్‌పై దిగుమతి ప్రీమియం బ్యారెల్‌కు దాదాపు 1డాలర్ పెరిగి బ్యారెల్‌కు 9.80డాలర్లకి చేరుకుంది. అయితే హెచ్ఎస్డీ లో ఈ ప్రీమియం బ్యారెల్‌కు 5డాలర్ల స్థాయిలో స్థిరంగా ఉంది.అంతకుముందు అక్టోబర్ 31న ప్రభుత్వం పెట్రోల్ ధరలను రూ.3.85, హైస్పీడ్ డీజిల్ ధరలను లీటరుకు రూ.1.35 పెంచింది. ఇప్పుడు ఈ కొత్త మార్పు తర్వాత, పెట్రోల్, హెచ్ఎస్‌డి ధరలు మళ్లీ లీటరుకు రూ.4, రూ.5 పెరిగే అవకాశం ఉంది. అంతర్జాతీయ మార్కెట్‌లో పెట్రోలు ధర బ్యారెల్‌కు 77.2 డాలర్లకు చేరగా, అంతకుముందు బ్యారెల్‌కు 75.6 డాలర్లుగా ఉంది. అదేవిధంగా, హెచ్ఎస్‌డి ధర బ్యారెల్‌కు 88డాలర్ల నుండి 83.6డాలర్లకు చేరింది. రూపాయి మారకం విలువలో స్వల్ప మార్పు కూడా ఉంది. దీని కారణంగా దిగుమతి చేసుకున్న చమురు ధరలు మరింత పెరిగే అవకాశం ఉంది.పెట్రోలు ప్రధానంగా ప్రైవేట్ వాహనాలు, చిన్న వాహనాలు, రిక్షాలు, ద్విచక్ర వాహనాలలో ఉపయోగించబడుతుంది. ఇంధన ధరల పెరుగుదల



మధ్యతరగతి, పేద తరగతి ప్రజల బడ్జెట్‌పై ప్రత్యక్ష ప్రభావం చూపుతుంది. మరోవైపు, హెవీ వెహికల్స్, రైళ్లు, ట్రక్కులు, బస్సులు, ట్రాక్టర్లు, ట్యూబ్‌వెల్‌లు, థ్రెషర్‌ల వంటి వ్యవసాయ ఇంజిన్‌లలో హెచ్ఎస్ డీ ఉపయోగించబడుతుంది. దీని ధర పెరగడం మూలనా ఇది కూరగాయల ధరలను కూడా పెంచుతుంది. ఒక్కసారి పాకిస్తాన్ ద్రవ్యోల్బణం బరిలోకి ప్రవేశిస్తుంది. పెట్రోల్, హెచ్ఎస్‌డి ప్రభుత్వానికి ముఖ్యమైన ఆదాయ వనరులు. వారి నెలవారీ విక్రయాలు 7 లక్షల నుంచి 8 లక్షల టన్నులు ఉండగా, కిరోసిన్ డిమాండ్ 10,000 టన్నులకు మాత్రమే పరిమితమైంది. పెట్రోలు, హెచ్ఎస్‌డి ధరలు పెరగడం సాధారణ ప్రజలపై ఒత్తిడిని మాత్రమే కాకుండా, పెరుగుతున్న ద్రవ్యోల్బణానికి దారి తీస్తుంది. ఇది రైతుల నుండి రవాణా రంగానికి ప్రతి ఒక్కరిపై ప్రభావం చూపుతుంది.

## ఉద్యోగ పరీక్షల షెడ్యూల్‌పై విద్యార్థులు నిరసన



**లక్నో:** ఉద్యోగ పరీక్షల షెడ్యూల్‌పై విద్యార్థులు మండిపడ్డారు. ఒకే రోజు, ఒకే షిఫ్ట్‌లో నిర్వహించాలని డిమాండ్ చేశారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యాలయం వద్ద భారీ స్థాయిలో నిరసన చేపట్టారు. దీంతో విద్యార్థులను అడ్డుకునేందుకు పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఉత్తరప్రదేశ్‌లో ప్రొవిన్షియల్ సివిల్ సర్వీస్ (పీసీఎస్) ప్రిలిమ్స్ ఎగ్జామ్ డిసెంబరు 7, 8 తేదీల్లో ఉదయం 9.30 నుంచి 11.30, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 4.30 వరకు రెండు షిఫ్టుల్లో నిర్వహించనున్నట్లు ఆ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించింది. అలాగే రివ్యూ, అసిస్టెంట్ రివ్యూ ఆఫీసర్ పోస్టుల భర్తీ పరీక్షను డిసెంబరు 22, 23 తేదీల్లో రెండు షిఫ్టుల్లో నిర్వహిస్తామని పేర్కొంది. అభ్యర్థుల ప్రయోజనంతోపాటు, అవకతవకలకు అవకాశం లేని కేంద్రాల్లో ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహిస్తామని కమిషన్ వెల్లడించింది.ల కాగా, ఈ ఉద్యోగ పరీక్షలను రెండు రోజుల్లో, రెండు షిఫ్టుల్లో నిర్వహించడంపై విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు. పేపర్ లీక్ అయ్యే అవకాశాలు ఎక్కువని ఆరోపించారు. ఈ నేపథ్యంలో పరీక్షలను ఒక రోజు, ఒక షిఫ్ట్‌లోనే నిర్వహించాలని డిమాండ్ చేశారు. గురువారం ఉదయం ప్రయాగ్‌రాజ్‌లోని ఉత్తరప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యాలయం వద్ద విద్యార్థులు భారీగా నిరసన చేపట్టారు. పోలీసులతో ఘర్షణకు దిగారు. బారికేడ్లను తొలగించి ముందుకెళ్లేందుకు ప్రయత్నించారు. మరోవైపు కమిషన్ కార్యాలయం వద్ద విధ్వంసానికి పాల్పడిన 12 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. దీనిపై ప్రతిపక్షాలు మండిపడ్డాయి. ఇప్పుడు విద్యార్థుల ఇళ్లను బుల్డోజర్‌తో సీఎం యోగి కూల్చివేస్తారా? అని ఎస్పీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ ప్రశ్నించారు. అయితే విద్యార్థుల ఆందోళనతో ప్రభుత్వం దిగి వచ్చింది. సామరస్యపూర్వక పరిష్కారాన్ని యోచించాలని డిప్యూటీ సీఎం కేశవ్ ప్రసాద్ మౌర్య అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ అధికారులు సమావేశమయ్యారు. విద్యార్థుల ఆందోళనపై చర్చిస్తున్నారు. పరిష్కార మార్గాలపై సమాలోచనలు చేస్తున్నారు.

## విచారణకు స్వీకరించలేం



**ఇంటర్నెట్ డెస్క్:** కేంద్ర ప్రభుత్వం వాట్సాప్‌ను నిషేధించేలా మార్గదర్శకాలు జారీ చేయాలంటూ దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని సర్వోన్నత న్యాయస్థానం తిరస్కరించింది. ఈ పిల్‌ను విచారణకు స్వీకరించలేమని స్పష్టం చేసింది. కేరళకు చెందిన ఓమన్‌కుట్టన్ అనే సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ఈ పిల్ దాఖలు చేశారు. ఐటీ చట్టం - 2021 మార్గదర్శకాలకు కట్టుబడని వాట్సాప్‌పై నిషేధం విధించాలని కోరారు. రాజ్యాంగంలో 21 అధీకరణలోని ప్రాథమిక హక్కులను వాట్సాప్ ఉల్లంఘిస్తోందని పిటిషనర్ తన వ్యాజ్యంలో పేర్కొన్నారు. దేశ ప్రయోజనాలకు, భద్రతకు ఈ యాప్ ముప్పుగా మారిందని ఆరోపించారు. 'ప్రభుత్వానికి సహకరించకుండా, తన టెక్నాలజీలో మార్పులకు అంగీకరించని వాట్సాప్‌ను దేశంలో కార్యకలాపాలు కొనసాగించేందుకు అనుమతించకూడదు. దేశ ప్రయోజనాలకు విఘాతం కలిగిస్తున్న అనేక వెబ్‌సైట్స్ యాప్స్‌ను కేంద్రం గతంలో బ్యాన్ చేసింది" అని పిటిషనర్ పేర్కొన్నారు. కానీ సుప్రీం కోర్టు మాత్రం ఈ పిల్‌ను తిరస్కరించింది. ఈ విషయంలో జోక్యం చేసుకోలేమని పేర్కొంది.

## 2028లోనూ అమెరికా అధ్యక్ష రేసులో ఉంటా



అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో సంచలన విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్ రెండోసారి ఇంకా బాధ్యతలు చేపట్టనేలేదు. కానీ అప్పుడే మూడోసారి పోటీపడాలనే ఆకాంక్షను వెలిబుచ్చారు. పార్టీ మద్దతుదారులు వద్దంటే తప్ప మరోసారి అధ్యక్ష ఎన్నికల బరిలో ఉంటానని పరోక్షంగా వెల్లడించారు. ఈమేరకు బుధవారం జరిగిన రిపబ్లికన్ నేతల సమావేశంలో ట్రంప్ ఈ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సమావేశానికి ముందు రిపబ్లికన్ నేతలు ప్రెసిడెంట్ గా ఎన్నికైన ట్రంప్ ను ఘనంగా స్వాగతించారు. అనంతరం ట్రంప్ మాట్లాడుతూ.. 'ఎన్నికల్లో విజయం సాధించడం బాగుంది కదా.. మీరు వద్దంటే నేను మరోసారి అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయను' అని అన్నారు. అమెరికా రాజ్యాంగం ప్రకారం రెండుసార్లు అధ్యక్ష బాధ్యతలు నిర్వహించిన వ్యక్తి మూడోసారి పోటీ చేయడానికి వీలులేదు. ఈ విషయంపై అమెరికా రాజ్యాంగానికి 22వ సవరణ చేశారు. ప్రెసిడెంట్ గా ఏ వ్యక్తి అయినా రెండుసార్లకు మించి బాధ్యతలు చేపట్టకూడదని ఈ సవరణ చెబుతోంది. అయితే, ఈ సవరణ ప్రతిపాదించిన సమయంలో కానీ, అమలులోకి వచ్చిన కాలంలో కానీ అమెరికా అధ్యక్షుడిగా ఉన్న, తాత్కాలికంగా అధ్యక్ష బాధ్యతలు నిర్వహిస్తున్న వారికి మినహాయింపు ఉంటుందని పేర్కొంది. ఈ సవరణ అమలులోకి వచ్చిన ఏడేళ్ల తర్వాత రాష్ట్రాల సమ్మతితో ఈ రూల్ ను తొలగించవచ్చని పేర్కొంది. నాలుగింట మూడోవంతు శాసన సభ్యులు ఆమోదం తెలిపితే మరోసారి రాజ్యంగ సవరణ చేసి ఈ రూల్ ను మార్చవచ్చని తెలిపింది. దీంతో రెండు సార్లు అధ్యక్ష బాధ్యతలు నిర్వహించిన తర్వాత ట్రంప్ మూడోసారి కూడా అధ్యక్షుడిగా పోటీ చేయాలంటే అమెరికా రాజ్యాంగానికి సవరణ చేయాల్సి ఉంటుంది. ట్రంప్ తాజా వ్యాఖ్యలు చూస్తే ఈ సవరణ దిశగా ప్రయత్నాలు చేస్తాడని అమెరికా రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

## ముంబై ఎయిర్‌పోర్ట్‌ను పేల్చేసేందుకు కుట్ర..

## బెదిరింపు కాల్‌తో అప్రమత్తమైన అధికారులు

ముంబైలోని ఛత్రపతి శివాజీ అంతర్జాతీయ విమానాశ్రయానికి బాంబు బెదిరింపులు వచ్చాయి. విమానాశ్రయాన్ని పేల్చేసేందుకు కుట్ర జరుగుతోందంటూ బుధవారం మధ్యాహ్నం సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ కంట్రోల్ రూమ్‌కు ఫోన్ కాల్ వచ్చింది. అజర్‌బైజాన్ కు వెళ్తున్న మహమ్మద్ అనే ప్రయాణికుడు విమానంలో పేలుడు పదార్థాలను తీసుకెళ్తున్నట్లు సదరు కాలర్ హెచ్చరించాడు. బెదిరింపు కాల్‌తో అప్రమత్తమైన సీఐఎస్ఎఫ్ వెంటనే సహార్ పోలీసులను అప్రమత్తం చేసింది. రంగంలోకి దిగిన పోలీసులు విమానాశ్రయం ఆవరణలో భద్రతా చర్యలను కట్టుదిట్టం చేశారు. ఎయిర్‌పోర్ట్‌లో క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. ఈ ఘటనతో ముంబై ఎయిర్‌పోర్ట్‌లో తీవ్ర కలకలం సృష్టించింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

అగ్నిధార

# పథకం ప్రకారమే లగచర్ల దాడి

-మొదటిపేజీ తరువాయి

ఆధారాలు పోలీసులు సమర్పించలేదని పట్నం నరేందర్‌రెడ్డి స్పష్టం చేశారు. రిమాండ్ డైరీలో పేర్కొన్నట్లు అరెస్టును సమర్థించే కారణాలు తెలపలేదని అన్నారు. అరెస్టు అక్రమం, రాజకీయ ప్రేరేపితమన్న విషయాన్ని కిందికోర్టు గ్రహించలేదన్నారు. వీటిని పరిగణనలోకి తీసుకుని రిమాండ్ ఉత్తర్వులను కొట్టివేయాలని పట్నం నరేందర్‌రెడ్డి హైకోర్టుకు విన్నవించారు. కాగా సోమవారం ఈ పిటిషన్ విచారణకు వచ్చే అవకాశం ఉంది. అలాగే లగచర్ల దాడి కేసు ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలని హైకోర్టులో లగచర్ల ప్రజలు పిటిషన్ దాఖలు చేశారు. తమ కుటుంబ సభ్యులపై అక్రమ కేసు పెట్టారని ఈ కేసులను కొట్టి వేయాలని హైకోర్టులో గ్రామస్తులు పిటిషన్ వేశారు.



**పథకం ప్రకారమే లగచర్ల దాడి ..**

కాగా.. వికారాబాద్ జిల్లా, కొడంగల్ లగచర్ల దాడి పథకం ప్రకారమే జరిగిందని.. ఒక్కటొక్కటిగా సాక్ష్యాలు వెలుగులోకి వస్తున్నాయని పోలీసులు తెలిపారు. సర్కార్ ఇచ్చిన జాబితాలో.. బీఆర్ఎస్ నేత సురేష్‌కు సంబంధించిన భూమి లేదని ప్రభుత్వం తేల్చింది. సురేష్, సోదరుడు మహేష్‌కు ఎలాంటి భూమి లేదని నివేదిక ఇచ్చింది. 42 మంది నిందితుల్లో 17 మందికి ల్యాండ్ లేదని జిల్లా కలెక్టర్ తేల్చారు. బయట గ్రామం నుంచి వచ్చి దాడులకు పాల్పడినట్టు ఐజీ సత్యనారాయణ వెల్లడించారు. పట్నం నరేందర్‌రెడ్డి సెల్‌ఫోన్‌ను పోలీసులు సీజ్ చేశారు. ఫోన్ ఓపెన్ చేసేందుకు మేజిస్ట్రేట్ అనుమతి కోరారు. సురేష్, నరేందర్‌రెడ్డి నుంచి ఎవరి నుంచి ఆదేశాలు వచ్చాయో తేల్చే పనిలో పోలీసులు ఉన్నారు. పట్నం నరేందర్ రెడ్డిను కస్టడీకి పోలీసులు కోరారు.

**దర్యాప్తు ముమ్మరం..**

లగచర్ల ఘటనపై పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. మొత్తం ఈ కేసులో 20 మందిని అరెస్ట్ చేసి రీమాండ్‌కు తరలించారు. ఇప్పటికే బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన విషయం తెలిసిందే. ఆయనకు కొండంగల్ కోర్టు ఈ నెల 27 వరకు రీమాండ్ విధించింది. పట్నం నరేందర్ రెడ్డి రీమాండ్ రీపోర్ట్‌లో కేటీఆర్ పేరు చేర్చారు. కేటీఆర్‌తో నరేందర్ రెడ్డి పలుమార్లు ఫోన్ చేసి మాట్లాడినట్లు పోలీసులు గుర్తించారు. కాల్ డేటాతో పాటు.. ఇద్దరి మధ్య సంభాషణలకు సంబంధించి కాల్ రికార్డులు స్వాధీనం చేసుకున్నారు. రైతులను రెచ్చగొట్టి అధికారులపై దాడులతో పాటు.. ఎంత వరకైనా వెళ్లాలంటూ నరేందర్ రెడ్డిని కేటీఆర్ పురమాయించినట్లుగా ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది.

**కేటీఆర్లో పార్క్‌లో నరేందర్‌రెడ్డి అరెస్ట్..**

నరేందర్‌రెడ్డి బుధవారం ఉదయం 6 గంటల సమయంలో జూబ్లీహిల్స్‌లోని కేబీఆర్ పార్క్‌లో ఉండగా.. వికారాబాద్ టాస్క్‌ఫోర్స్, ప్రత్యేక పోలీసు బృందాలు అరెస్టు చేశాయి. అక్కడి నుంచి నేరుగా వికారాబాద్‌లోని పోలీసు శిక్షణ కేంద్రానికి తరలించాయి. ఉదయం 8.30 నుంచి 1.30 వరకు.. ఐదుగంటల పాటు నరేందర్‌రెడ్డిని డీఎస్పీ స్థాయి అధికారి నేతృత్వంలోని దర్యాప్తు బృందం విచారించింది. ఆ తర్వాత తమ వద్ద ఉన్న సాంకేతిక ఆధారాలను ఆయన ముందు పెట్టి.. పలు ప్రశ్నలు సంధించింది. అదే సమయంలో.. జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, ఆ తర్వాత మల్టీజోన్-2 ఐజీ సత్యనారాయణ కూడా నరేందర్‌రెడ్డిని విడివిడిగా విచారించారు. "అధికారులపై దాడికి ముందు బోనగాని సురేశ్‌రాజ్‌తో ఏం మాట్లాడారు? కర్రలు, కారంపొడిని సిద్ధం చేసుకోవాలని గ్రామస్థులను ప్రోత్సహించారా? దాడి జరిగిన తర్వాత సురేశ్ కాల్ చేశాడా? ఇప్పుడు అతను ఎక్కడ ఉన్నాడు?" అని పోలీసులు ప్రశ్నించినట్లు తెలిసింది.

**ముక్తసరి సమాధానాలు..**

అయితే.. నరేందర్‌రెడ్డి విచారణకు సహకరించలేదని తెలిసింది. పలు ప్రశ్నలకు "తెలియదు".. "నాకు సంబంధం లేదు".. "కాదు".. అని ముక్తసరి సమాధానాలు చెప్పినట్లు సమాచారం. "ఎమ్మెల్యేగా పనిచేశాను. కార్యకర్తలు ఫోన్ చేస్తుంటారు. ప్రతి ఒక్కరి ఫోన్‌ను ఆన్సర్ చేస్తాను" అని పేర్కొన్నట్లు విశ్వసనీయవర్గాలు తెలిపాయి. దర్యాప్తునకు నరేందర్‌రెడ్డి సహకరించకపోవడంతో.. తమ వద్ద ఉన్న సాంకేతిక ఆధారాలను ముందు పెట్టిన పోలీసులు.. నరేందర్‌రెడ్డిని అరెస్టు చేస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం నరేందర్‌రెడ్డిని పరిగి మీదుగా కొడంగల్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ వైద్య పరీక్షలు నిర్వహించాక.. కొడంగల్ కోర్టులో హాజరుపరిచారు. అప్పటికే పోలీసులు అక్కడ రిజర్వ్ బలగాలతో భారీ భద్రతను ఏర్పాటు చేశారు. నరేందర్‌రెడ్డి తరఫున బీఆర్ఎస్ లీగల్‌సెల్ న్యాయవాదులు వాదనలను వినిపించారు. వాదోపవాదాలను నమోదు చేసుకున్న జడ్జి.. నరేందర్‌రెడ్డికి 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించారు. భారీ పోలీసు బందోబస్తు మధ్య నరేందర్‌రెడ్డిని చర్లపల్లి జైలుకు తరలించారు. ఈ కేసులో మంగళవారం 16 మంది రిమాండ్‌కు వెళ్లగా.. బుధవారం నరేందర్‌రెడ్డితోపాటు శివ(ఏ-3), బోగమోని మహేశ్(ఏ-21), బేగరి విశాల్(ఏ-22), నీరటి సాయిలు(ఏ-24), నీరటి రమేశ్(ఏ-27)లను పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. కాగా.. కొడంగల్ కోర్టు వద్ద పలువురు బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలిచ్చారు. కుట్రపూరితంగా నరేందర్‌రెడ్డిని అరెస్టు చేశారని ఆరోపించారు. అటు కొడంగల్ నియోజకవర్గంలో ఇంటర్నెట్ సేవల బంద్ కొనసాగుతోంది. దీంతో.. మంగళవారం కూడా మీసేవా కేంద్రాలు, బ్యాంకులు పనిచేయలేదు.

# కాంగ్రెస్, బీఆర్ఎస్ మాపై తప్పుడు ఆరోపణలు

**న్యూఢిల్లీ/హైదరాబాద్:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిడి మిడి జ్ఞానంతో మాట్లాడుతున్నారని... గవర్నర్ ఏ నిర్ణయం తీసుకోవాలన్నా లీగల్ ఒపీనియన్ తీసుకోవాల్సి ఉంటుందని ఈ క్రమంలో కొంత జాప్యం జరిగితే తొందరపాటుగా వ్యాఖ్యలు చేయడం సరికాదని, అంతమాత్రాన బీజేపీ, బీఆర్ఎస్ ఒకటే చెప్పడం అవివేకమని కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ.. అవినీతి ఎక్కడ జరిగినా విచారణ జరపాలన్నది తమ డిమాండ్ అని అన్నారు. కాళేశ్వరం మీద సీబీఐ విచారణకు డిమాండ్ చేశామని, సీఎం రేవంత్ రెడ్డి విచారణ కోరారా.. అని ప్రశ్నించారు. తెలంగాణ అభివృద్ధికి వ్యతిరేకంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు వ్యవహరిస్తున్నాయని ఆయన విమర్శించారు.

వైఫల్యాలను, అసమర్థత నుంచి దృష్టి మళ్లించేందుకు రెండు పార్టీలు పోటీ పడుతున్నాయని, కేటీఆర్, కేసీఆర్ ఇచ్చే సర్టిఫికెట్లు తమకు అవసరం లేదని కిషన్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ప్రధాని మోదీ తెలంగాణకు వచ్చి ప్రాజెక్టులు ప్రారంభించడానికి వస్తే బయటకు రాని కేసీఆర్, కేటీఆర్‌కు మాట్లాడే అర్హత లేదన్నారు. కలెక్టర్ మీద దాడి తప్పు అని.. కానీ గ్రామస్తులపై అక్రమ కేసులు పెట్టడం కూడా సరికాదని అభిప్రాయం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గంలో జరిగిన ఘటన అని, ఆయన తన ప్రజలతో మాట్లాడాలని కిషన్ రెడ్డి సూచించారు.



ప్రజలతో తప్ప ఏ పార్టీతో బీజేపీ ములాఖత్ అవ్వలేదన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నాయని మండిపడ్డారు. ఎవరు ఎవరికి మిత్రులో మీడియానే పరిశోధన చేసి చెప్పాలన్నారు.

మహారాష్ట్ర, ఝార?ండ్‌లలో బీజేపీ అధికారంలోకి రాబోతుందని, ఒక్క అవినీతి, కుంభకోణం ఆరోపణ లేకుండా బీజేపీ, శివసేన ప్రభుత్వ పాలన సాగిందని కిషన్ రెడ్డి అన్నారు. ఇండియా ఇంటర్నేషనల్ ట్రేడ్ ఫెయిర్‌లో బొగ్గు శాఖ, గనుల శాఖ విడివిడిగా పెవిలియన్లు ఏర్పాటు చేశామన్నారు. కోల్ ఇండియా ప్రపంచంలోనే 3వ అతిపెద్ద బొగ్గు ఉత్పత్తిదారని, ఇది ఏర్పాటు చేసి 50 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామన్నారు. బొగ్గు వెలికితీత ముగిసిన తర్వాత ఆ గనులను పర్యావరణానికి, ప్రజలకు ఉపయోగపడేలా ఎలా తీర్చిదిద్దాలి అన్న విషయంపై పనిచేస్తున్నామని చెప్పారు. బొగ్గు పరిశ్రమలో ప్రమాదాలు లేకుండా కార్మికుల క్షేమమే ప్రధాన ఎజెండాగా కార్యక్రమాలు రూపొందించామన్నారు. వచ్చే ఏడాది అక్టోబర్ వరకు కోల్ ఇండియా ఫౌండేషన్ డే ఉత్సవాలు నిర్వహిస్తామని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

**గనుల శాఖకు సంబంధించి:**

దేశ అవసరాలకు 95 శాతం రాగి దిగుమతులు చేసుకుంటున్నామని, నిత్యజీవితంలో కాపర్ వినియోగం ఉంటుందని కిషన్ రెడ్డి తెలిపారు. కాపర్ సహా అనేక ఖనిజాలు, ధాతువులు, క్రిటికల్ మినరల్స్ విషయంలో ఆత్మనిర్భర్, స్వయం సమృద్ధి సాధించే ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. క్రిటికల్ మినరల్స్‌లో లిథియం ఒకటని.. దాన్ని వెలికితీయడం కష్టతరమైన ప్రక్రియ అని పేర్కొన్నారు. ఈ క్రమంలో కాబిల్ సంస్థను ఏర్పాటు చేశామని, ఇది వివిధ దేశాలు సందర్శించి లిథియం నిక్షేపాల వెలికితీత గురించి తెలుసుకుంటుందన్నారు. సముద్రగర్భంలో ఉన్న ఖనిజాల వెలికితీత గురించి వేలం ప్రక్రియ నిర్వహిస్తామని, లిథియం విషయంలో ఆస్ట్రేలియా, అమెరికా, అరబ్ దేశాలతో ఒప్పందాలు కుదుర్చుకున్నామని కిషన్ రెడ్డి తెలిపారు

# లగచర్ల ప్రజల తరపున న్యాయ పోరాటం చేస్తాం

**హైదరాబాద్ :** లగచర్ల ప్రజల తరపున తప్పకుండా న్యాయ పోరాటం చేస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఆ గ్రామ ప్రజలకు అండగా ఉంటాం.. తప్పకుండా ఆదుకుంటామని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో లగచర్ల బాధిత మహిళలతో కేటీఆర్ సమావేశమై వారి బాధలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. లగచర్ల తండాల మహిళలు మాటలు విన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, అడ్డగోలుగా మాట్లాడుతున్న మంత్రులను ఒక్కటే అడుగుతున్నా. మేం రెచ్చగొడితే, మేం పైసలు ఇస్తే కొట్లాడమంటే కొట్లాడేవారిలాగా వీళ్లు కనబడుతున్నారా..? బాధిత మహిళలు ఇంత స్పష్టంగా, డైరెక్ట్‌గా చెబుతున్నారు. భూములు తీసుకుంటామని నోటీసులు ఇవ్వలేదు. చెప్పలేదు. ఫార్మా కంపెనీ వల్ల లాభం ఏంటో చెప్పలేదు. 9 నెలల నుంచి ఆందోళన చేస్తుంటే ఏ ఒక్కరు కూడా పట్టించుకోలేదు. ఎన్నికల తర్వాత మరుసటి నెల నుంచి పంచాయితీ జరుగుతుందని బాధిత మహిళలు తెలుపుతున్నారని కేటీఆర్ పేర్కొన్నారు.



కేసీఆర్ తరపున మాట ఇస్తున్నాం. మీ మనువండ్లు, పిల్లలు, భర్తలు ఇంటికి తిరిగి వచ్చే దాకా మేం చూసుకుంటాం. అండగా నిలబడుతాం. ఆందోళన చెందకండి.. కోర్టుకు పోయి కొట్లాడుతాం. అర్థం పర్థం లేకుండా భూమి గుంజుకుంటాం అంటే ఊరుకోమని మహిళలు చెబుతున్నారు. జానెడు భూమి కోసం తలలు పగులగొట్టుకుంటాం.. కొట్లాడుతాం. మా ప్రాణం పోయినా భూమి ఇవ్వం అని మహిళలు చెబుతున్నారని కేటీఆర్ తెలిపారు. ఇంత మంది ఆవేదనను రాజకీయ కుట్రగా చిత్రీకరించి, భూములు గుంజుకునే కుట్ర చేస్తోంది ప్రభుత్వం. కచ్చితంగా న్యాయ పోరాటం చేసి అడ్డుకుంటాం. పూర్తి స్థాయిలో అండగా ఉంటాం. న్యాయం చేసే ప్రయత్నం చేస్తాం. లగచర్లలో అరెస్టు అయిన వారికి చిత్రహింసలు పెడుతున్నారు. నడవలేని, మాట్లాడలేని పరిస్థితిలో ఉన్నారు. జాతీయ, రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌ను కోరుతున్నాను. ఈ ఘటనను సుమోటోగా తీసుకుని వెంటనే విచారణ చేయండి. జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేయాలని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణను కోరుతున్నాను. పౌర, గిరిజన, మహిళ సంఘాలు కూడా ఈ దురాగతాలపై, కితరాక చర్యలపై స్పందించాలి. రాజకీయ రంగు పులిమి ఇంత మంది గొంతు కోసే ప్రయత్నం చేస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం. భూములు లాక్కొనే ప్రయత్నం చేస్తున్నది. దుర్మార్గపు ప్రభుత్వాన్ని ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఉందని కేటీఆర్ స్పష్టం చేశారు.

## గత పాలనలోనే విద్యారంగం నిర్లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

విద్యా కమిషన్ ఏర్పాటు చేసిన ఘనత రాష్ట్రానికే దక్కిందని అన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రభుత్వ గురుకులాలు, పాఠశాలలను వారంలో రెండు రోజులు సందర్శించాలని సూచించారు. "ప్రభుత్వ పాఠశాలల ప్రతిష్ఠ దెబ్బతింటుంది. ఆ ప్రతిష్ఠ పునరుద్ధరించవలసిన బాధ్యత మనందరి మీద ఉంది. ప్రైవేట్ పాఠశాలల కంటే అన్నిరకాల మౌలిక వసతులను ఏర్పాటు చేయటానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ప్రతి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీలకు నా సూచన, తప్పకుండా పాఠశాలలను పరివేక్షించండి. వాళ్ల సమస్యలను తెలుసుకోండి. అదేవిధంగా కలెక్టర్‌లు సహా జిల్లాస్థాయి అధికారులు పర్యవేక్షించకుంటే వారి ప్రమోషన్ల విషయంలో వీటన్నింటిని పరిగణలోకి తీసుకుంటాం."-సీఎం రేవంత్‌రెడ్డి, ముఖ్యమంత్రి హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టకపోతే జైలుకు పంపుతాం : గురుకులాలు, ప్రభుత్వపాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టకపోతే, జైలుకెళ్లటం ఖాయమని నిర్వాహకులను హెచ్చరించారు. విద్యార్థులకు సన్న బియ్యంతో మంచి అన్నం పెట్టాలని, దొడ్డు బియ్యం, కుళ్లిన కూరగాయాలతో భోజనం పెడితే ఊరుకునేది లేదని ఘాటుగా స్పందించారు. పిల్లలు మరోసారి కలుషిత ఆహారంపై రోడ్డెక్కి ఆందోళనలు చేయడం కనపడొద్దని స్పష్టం చేశారు. ఎవరు అడ్డొచ్చినా కులగణన ఆగదన్న ముఖ్యమంత్రి సర్వేపై అపోహలు తొలగించే బాధ్యత విద్యార్థులదేనని స్పష్టం చేశారు. తల్లిదండ్రులకు, చుట్టుపక్కలవారికి కులగణనపై అవగాహన కల్పించాలని కోరారు. అంతకు ముందు బాలల దినోత్సవం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఎస్‌సీఈఆర్‌టీలో నిర్వహించిన విద్యార్థుల మాక్ అసెంబ్లీ కార్యక్రమానికి హాజరయ్యారు. మాక్ అసెంబ్లీని వీక్షించి, వారిని అభినందించారు. విపక్షాలు ఆందోళన చేసినా ప్రభుత్వం సమన్వయంతో సభను నడిపించేలా చూడాలి.. కానీ దురదృష్టవశాత్తు ఈరోజుల్లో కొందరు సభను ఎలా వాయిదా వేయాలా అనే విధంగా చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రస్తుత రాజకీయాల్లో యువతరం ఉండాల్సిన అవసరం ఎంతో ఉందని సీఎం అభిప్రాయపడ్డారు.

## రైతులను నష్టపెట్టాలన్నది తమ ప్రభుత్వ ఉద్దేశం కాదు

-మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... వికారాబాద్ జిల్లాకు ఫస్ట్ మేజిస్ట్రేట్‌గా ఉన్న కలెక్టర్‌పైనే హత్యాయత్నం చేయడానికి కుట్ర పన్నారని ఆరోపించారు. అధికారుల మీద దాడి జరగడం మనమీద మనం దాడి చేసుకునట్లేనని అన్నారు. రైతుల ముసుగులో కొంతమంది గులాబీ గూండాలు శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శలు చేశారు. కుట్రపూరితంగా అధికారులను రైతులకు దూరం చేసే ప్రయత్నం కొంతమంది చేస్తున్నారని మండిపడ్డారు. గులాబీ గూండాల కుట్రలను రైతాంగం అర్థం చేసుకోవాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.



ప్రజలను కాపాడుకున్నట్లే, అధికారులను కాపాడుకోలేకపోతే పని చేయడానికి ఏ అధికారి ముందుకు వస్తారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కూడా ఇదే పద్ధతి పాటించారా అని నిలదీశారు. ఏం తప్పుచేశారని ఆనాడు ఖమ్మంలో మిర్చి రైతులకు సంకెళ్లు వేసి జైల్లో పెట్టారని ప్రశ్నించారు. మల్లన్నసాగర్‌లో రైతులను దేశద్రోహులుగా చిత్రీకరించారని ఆరోపించారు. పిల్లా, పాపా, ముసలి అనే తేడా లేకుండా రాత్రికి రాత్రి వారిని అరెస్ట్ చేసి సంకెళ్లు వేసిన సంగతి మరిచారా అని ప్రశ్నించారు. కేటీఆర్ నియోజకవర్గం సిరిసిల్లలో దళితులకు బేడీలు వేసిన సంగతి మరిచిపోయారా అని నిలదీశారు. లగచర్లలో ఆ పరిస్థితి లేదు కదా అని మంత్ర పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రశ్నించారు.

## పోలీసులు అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పా

-మొదటిపేజీ తరువాయి

అనుచరులైన మదన్ రెడ్డి, రాజ్ కుమార్ ఫోన్ల ట్యాప్ చేయడంపై పలు పశ్నలు సంధించారు. ఈ ఇద్దరి ఫోన్‌లు ట్యాప్ చేసినట్టు వచ్చిన రిపోర్టును లింగయ్య ఎదుటపెట్టి ప్రశ్నల వర్షం కురిపించారు. మునుగోడు ఉపఎన్నికల సందర్భంగా డబ్బు తరలింపుపైనా ప్రశ్నలు సంధించారు. విచారణ అనంతరం చిరుమర్తి లింగయ్య మీడియాతో మాట్లాడారు.



ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ.. "పోలీసులు అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పా. తనకు తెలిసిన అధికారి కాబట్టి నేను గతంలో అడిషనల్ ఎస్పీ తిరుపతన్నతో మాట్లాడాను. మదన్ రెడ్డి, రాజ్ కుమార్ ఫోన్ నంబర్లు తిరుపతన్న అడిగారు. వారిద్దరి ఫోన్ నంబర్స్ నా అనుచరుల వద్ద తీసుకుని అతనికి ఇచ్చాను. నంబర్లు ఎందుకు ఆడిగావని నేను తిరుపతన్నను ప్రశ్నించా. కానీ మునుగోడు ఎన్నికల సమయంలో ప్రచారం ఎలా జరుగుతుందని తిరుపతన్న నన్ను అడిగారు. ప్రచారం బాగానే జరుగుతోందని నేను ఫోన్లో చెప్పా. ఎమ్మెల్యే వేముల వీరేశం అనుచరుల ఫోన్ ట్యాప్ చేశారనేది అవాస్తవం. మీడియాలో ఎక్స్‌పోజ్ అవ్వాలనే ఉద్దేశంతో కొంతమంది నాపై తప్పుడు కామెంట్స్ చేస్తున్నారు. ఈ కేసులో ఎప్పుడు విచారణకు పిలిచినా పోలీసులకు నేను సహకరిస్తా. ఈ కేసుతో నాకు ఎటువంటి సంబంధం లేదు. తిరుపతన్నతో మాట్లాడిన కాల్ లిస్ట్ ఆధారంగానే నన్ను ప్రశ్నించారు. పోలీసుల దగ్గర ఏదో ఆధారం ఉంది కాబట్టే నన్ను విచారించారని భావిస్తున్నా. నా స్టేట్మెంట్‌ను వీడియో రికార్డ్ చేశారు. ఎప్పుడు విచారణకు పిలిచినా సహకరిస్తా" అని చెప్పారు.

కాగా, ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో ఇద్దరు బీఆర్ఎస్ నేతలైన బొల్లం మల్లయ్య, పైళ్ల శేఖర్ రెడ్డికి సైతం పోలీసులు నోటీసులు ఇచ్చిన సంగతి తెలిసిందే. చిరుమర్తి లింగయ్య విచారణ తర్వాత మల్లయ్య, శేఖర్ రెడ్డిలను విచారించే అవకాశం ఉంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో మొదటిసారిగా రాజకీయ నేతలను పోలీసులు విచారిస్తున్నారు. ఈ అంశం రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. మాజీ ఎమ్మెల్యే లింగయ్య విచారణ తర్వాత మరో మాజీ మంత్రికి పోలీసులు నోటీసులు ఇచ్చే అవకాశం ఉంది.

## కేసీఆర్ పాలనపై మంత్రి జూపల్లి కృష్ణారావు ధ్వజం

**నిజామాబాద్:** కేసీఆర్ పరిపాలనలో తెలంగాణపై రూ. 8 లక్షల కోట్లు అప్పు చేశారని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. నిజామాబాద్ జిల్లాలోని ఎడపల్లి మండలం ఠానాకలాన్‌లో ఇవాళ(గురువారం) మంత్రి జూపల్లి పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మీడియాతో మాట్లాడుతూ...ధాన్యంతో రైతులు రైస్ మిల్లుల దగ్గరకు వెళ్లకుండా చూసే బాధ్యత అధికారులదేనని మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పారు. పంటమార్పిడి చేస్తేనే పంటసారం పెరుగుతుందన్నారు. రైతులు పంట మార్పిడిపై ఆలోచన చేయాలని సూచించారు.కేసీఆర్ చేసిన అప్పునకు తమ ప్రభుత్వం నెలకు రూ.6 వేల కోట్లు వడ్డీ కడుతోందని అన్నారు. ప్రతి నియోజకవర్గానికి ప్రభుత్వం 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తుందని హామీ ఇచ్చారు. ఒక ఇంటికి రూ.5 లక్షల చొప్పున నాలుగు విడతల్లో డబ్బులు చెల్లిస్తామని మంత్రి జూపల్లి కృష్ణారావు మాటిచ్చారు.

**కలెక్టర్‌ను చంపాలనే కుట్ర బీఆర్ఎస్ చేసింది:జగ్గారెడ్డి**

వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను చంపాలనే కుట్ర బీఆర్ఎస్ నేతలు చేశారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆరోపించారు. కలెక్టర్ డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించి కలెక్టర్‌ను కాపాడారని అన్నారు. గురువారం గాంధీభవన్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ.. పథకం ప్రకారమే కలెక్టర్‌పై దాడి జరిగిందన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు పోలీసులను అడ్డుపెట్టుకుని ప్రజలపై బీఆర్ఎస్ దాడులు చేసిందని ధ్వజమెత్తారు.

## శివ స్వాములకు వంట సామాగ్రి అందజేత



### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆశాదీప్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి , శివాలయంలో శివ స్వాములకు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఆశాదిప్ రెడ్డి, సహకారంతో మార్చాల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా వంట సామాగ్రి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,శివ స్వాము లు 41 రోజులు భక్తి శ్రద్ధలతో శివునికి ప్రతిరోజు అభిషేకం చేస్తూ భక్తి మార్గంలో పూజలు నిర్వహించడం ద్వారా భక్తులకు, గ్రామ ప్రజలకు శివుని ఆశీర్వాదం ఉండాలని వారు కోరారు. అనంతరం వంట సామాగ్రి కల్పించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆశాదీప్ రెడ్డి కి శివ స్వాములు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆశాదీప్ రెడ్డి అభిమానులు భక్తులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీలు అమలు చేయని సర్కార్

- ఆడబిడ్డలను ఆశపెట్టి మోసం చేసిండ్లు
- చదువుకున్న వ్యక్తి మ్యానీఫెస్టో చైర్మన్ అని నమ్మి ఓట్లేసిండ్లు
- తెలంగాణా తరహాలోనే మహారాష్ట్రలో మోసం చేయాలని చూస్తుండ్లు
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**అగ్నిధారన్యూస్ మంథని :** అసెంబ్లీ ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీలు అమలుచేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పథకాల అమలును విస్మరించిందని, ముఖ్యంగా ఆడబిడ్డలకు ఆశచూపి మోసం చేసిందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలను వంచించి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరును ఎండగడుతూ ఈ నెల 14 నుంచి డిసెంబర్ 09 వరకు చేపట్టిన కాంగ్రెస్ ప్రజా వంచన దినాలు నిరసన కార్యక్రమాల్లో భాగంగా గురువారం మంథని పట్టణంలోని గాందీచౌక్‌లో జాతిపిత గాంధీకి వినతిపత్రం అందజేసి మాట్లాడుతూ...ఆరు గ్యారెంటీలతో పాటు మరో 420 హామీలను ప్రజల ముందు పెట్టి నయవంచన చేశారన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే పథకాలు అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పాలకులు 11నెలలు గడుస్తున్న ఆరు గ్యారెంటీల్లో కేవలం ఒక్క ఉచిత ప్రయాణం మినహా ఏవీ అమలు చేయడం లేదన్నారు.

## చికిత్స పొందుతున్నా వ్యక్తికి ఆర్థిక సహాయం



### ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్.

**అగ్నిదార న్యూస్ (ఎండ పల్లి):** పెద్దపల్లిజిల్లా ధర్మారం మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన కొడిపెల్లి సందీప్ ఇటీవల ధర్మారం మార్కెట్ యార్డులో ప్రమాదశాత్తూ విద్యుత్ఘాతంతో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి గురించి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి స్థానిక నాయకులు తీసుకెళ్లగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ సొసైటి వారితో మాట్లాడి 2 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయించారు.అట్టి 2 లక్షల రూపాయలకు సంబంధించిన చెక్కును గురువారం రోజున మల్లాపూర్ గ్రామంలో లక్ష్మణ్ కుమార్ మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు సొసైటి చైర్మన్ తో కలిసి సందీప్ కుటుంబానికి అందజేసారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే కి సందీప్ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాత్రికి రాత్రే వెలసిన శ్రీ హనుమాన్ విగ్రహం



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్:** ుహమ్మదాబాద్: మండల పరిధిలోని దేశాయిపల్లి గ్రామపంచాయతీ నంచర్ల గేట్ ఎక్స్ రోడ్లో 167 జాతీయ రహదారి ప్రక్కనే గురువారం రాత్రికి రాత్రే శ్రీ హనుమాన్ విగ్రహాన్ని ప్రతిష్టించడం జరిగింది. గత కొన్ని సంవత్సరాల నుండి ఈ భూమి పై వివాదం నడుస్తుందని గ్రామస్తులు తెలిపారు.

## సహకార వారోత్సవాలు విజయవంతం చేయాలి

### నవంబర్ 14 నుంచి 20 వరకు సహకార వారోత్సవాల నిర్వహణ.

### సహకార వారోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్.

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.

**అగ్నిధారన్యూస్,పెద్దపల్లి, నవంబర్ -14:-** జిల్లాలో 71వ అఖిలభారత సహకార వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులకు సూచించారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సహకార వారోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, భారతదేశంలో సహకార ఉద్యమం ఒక శతాబ్దానికి పైగా విస్తరించి ప్రపంచంలోనే అతి పెద్ద, అత్యంత ప్రభావంతమైన సామాజిక ఆర్థిక ప్రయత్నాలలో ఒకటిగా ఉద్భవించిందని అన్నారు. వికసిత్ భారత్ యొక్క దృక్పథాన్ని సహకారం చేయడంలో సహకార సంఘాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని , దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా నవంబర్ 14 నుంచి నవంబర్ 20 వరకు ప్రతి సంవత్సరం సహకార వారోత్సవాలు నిర్వహిస్తామని అన్నారు.ప్రస్తుత సంవత్సరంలో వికసిత్ భారత్



నిర్మించడంలో సహకార రంగం పాత్ర అంశం పై వారోత్సహాలు నిర్వహించాలని అన్నారు. నవంబర్ 14న సహకార ఉద్యమాన్ని బలోపేతం చేయడంలో సహకార మంత్రిత్వ శాఖ చొరవ పాత్ర, నవంబర్ 15న సహకార సంస్థల్లో ఆవిష్కరణ సాంకేతికత సు పరిపాలన, నవంబర్ 16న వ్యవస్థాపకత ఉద్యోగ కల్పన, నైపుణ్యాభివృద్ధి పోషించడంలో సహకార సంఘాల పాత్ర, నవంబర్ 17న సహకార సంస్థల రూపాంతం, నవంబర్ 18న సహకార సంస్థల మధ్య సహకారాన్ని బలోపేతం చేయడం, నవంబర్ 19నమహిళలు యువతు బలహీన వర్గాలకు కొరకు సహకార సంఘాలు, నవంబర్ 20న స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలు మెరుగైన ప్రపంచం కోసం ముందుకు సాగడంలో సహకార సంస్థల పాత్ర వంటి కార్యక్రమాలను అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణు,జిల్లా సహకార అధికారి శ్రీ మాల, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి లో రాజకీయ జోక్యం బిఆర్ఎస్ కంటె కాంగ్రెస్ దే ఎక్కువ.

### సొమ్ము సింగరేణి ది ప్రచారం రాష్ట్ర ప్రభుత్వానిది.

### ఏఐటియుసి లో చేరిన ఆర్జీ వన్ సివిల్ డిపార్ట్మెంట్ కార్మికులు.

### కండువాలు కప్పి యూనియన్ లోకి ఆహ్వానించిన సీతారామయ్య.

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** సింగరేణి లో రాజకీయ జోక్యం గత బిఆర్ఎస్ కంటె కాంగ్రెస్ ప్రభుత్వానిదే ఎక్కువగా ఉందని, సింగరేణి సొమ్ము ను విచ్చలవిడిగా వాడుకుంటూ ప్రచారం మాత్రం రాష్ట్ర ప్రభుత్వం చేసుకుంటుందని, రాష్ట్రంలో మార్పు అంటే ఇదేనా అని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పేర్కొన్నారు. గురువారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్లో జరిగిన ఏఐటియుసి లో సివిల్ డిపార్ట్మెంట్ కార్మికులు చేరిన సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సింగరేణి లో, రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం విధానాల వల్ల కార్మికులు, ఉద్యోగులు ప్రజలు మార్పు కోరుకుంటే సింగరేణి లో ఏఐటియుసి ని గుర్తింపు సంఘం గా, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ని గెలిపిస్తే, సింగరేణి సొమ్ము ను రాష్ట్ర ప్రభుత్వం వివిధ పథకాల కు, అభివృద్ధి పనుల కోసం వాడుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం మేమే చేసామని గొప్పగా ప్రచారం చేసుకోవడం దురదృష్టకరమని ఆయన అన్నారు. సింగరేణి రాష్ట్ర ప్రభుత్వ సంస్థ కాదని, ప్రభుత్వ రంగ సంస్థ అని, సింగరేణి సొమ్ము రాష్ట్ర ప్రభుత్వం వాడుకునె హక్కు లేద ని ఆయన అన్నారు. సింగరేణి సంస్థ స్వచ్ఛంద మని దానికి లాభాలు వచ్చిన, నష్టాలు వచ్చిన సింగరేణి కే సంబందం అని, నష్టం వస్తె రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా బడ్జెట్ సపోర్ట్ చేయదని ఆయన అన్నారు. సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం బకాయి పడ్డ 33 వేల కోట్ల రూపాయలు వెంటనే చెల్లి



ంచాలని ఆయన డిమాండ్ చేశారు. బకాయిలు వస్తెనె సింగరేణి మనుగడ కొనసాగుతుందని ఆయన అన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను కుదించిందని, దీని వల్ల భవిష్యత్తులో ప్రభుత్వ రంగ సంస్థల్లో పని చేస్తున్న కార్మికుల కు తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉందని, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ఏఐటియుసి తో పాటు పలు కార్మిక సంఘాలు పోరాటాలు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. సింగరేణి లో కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు స్ట్రక్చర్ మీటింగు లు పెట్టాలని యాజమాన్యం ను కోరడం జరిగిందని ఆయన అన్నారు.

**ఏఐటియుసి లో చేరిన సివిల్ డిపార్ట్మెంట్ కార్మికులు.**

సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని సివిల్ డిపార్ట్మెంట్ లో పని చేస్తున్న కార్మికులు మరియు వివిధ యూనియన్ లో పని చేస్తున్న నాయకులు ఏఐటియుసి లో చేరిన సందర్భంగా వారికి సీతారామయ్య కండువాలు కప్పి యూనియన్ లోకి ఆహ్వానించారు. యూనియన్ లోకి వచ్చిన వారికి ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కమిటీ శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఏఐటియుసి సివిల్ డిపార్ట్మెంట్ సలహాదారు బిట్టి వెంకటేశ్వర్లు అద్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శులు మడ్డి ఎల్లా గౌడ్, ముస్కె సమ్మయ్య, శ్రీరాంపూర్ బ్రాంచి కార్యదర్శి బాజీసైదా లు వారి నుద్దేశించి ప్రసంగించారు, నాయకులు నర్సింగరావు, ఆకునూరి శంకరయ్య, అటికేటి రాజు, వొన్నాల లక్ష్మి నారాయణ, జెరిపోతుల దేవయ్య, దాసరి శ్రీనివాస్, మేకల లింగయ్య, బొల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఏఐటియుసి లో చేరిన వారిలో తోట చెంద్రయ్య, బడుగు శంకరయ్య, బియ్యాల రామకృష్ణ, పుల్లూరి సాగర్, సంద రవిందర్, పొలసాని మహర్షి, బిక్షపతి, మిట్టపెల్లి మొగిలి, మిడివెల్లి రవిందర్, వెంకటస్వామి లు ఉన్నారు.

## వ్యక్తిగత వివరాలు గోప్యత పాటించాల్సిందే

### కుల గణన లో అనవసరమైన అంశాలు ప్రశ్నావళి నుండి తొలగించాలి

### -ప్రభుత్వం పునరాలోచన చేయాలి

### కుల గణన సర్వే వివరాలు సైబర్ నేరస్తులకు చిక్కకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

### డిహెచ్పిఎస్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ మద్దెల దినేష్



**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన ఇంటింటి సర్వేలో భాగంగా సేకరిస్తున్న సమాచారంలో వ్యక్తిగత గొప్యతకు భంగం కలిగే అవకాశం ఉందంటూ పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో దీని పై ప్రభుత్వం వెంటనే వివరణ ఇవ్వాలని డిహెచ్పిఎస్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ మద్దెల దినేష్ కోరారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 33వ డివిజన్ లో జరుగుతున్న సర్వే వివరాలు పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ కుల గణన సర్వే మంచిదే ఐనప్పటికీ కేవలం అందుకు సంబంధించిన అంశాలకే పరిమితం అవ్వాలని ఆయన సూచించారు. అసలే రోజు రోజుకి దేశంలో, రాష్ట్రంలో వందల కొద్ది సైబర్ నేరాలు హెచ్చుమీరి ప్రజలకు చెందిన కోట్లాది రూపాయలను సైబర్ నేరస్థులు గల్లంతు చేస్తున్న నేపథ్యంలో కులగణన సందర్భంగా సేకరిస్తున్న సెల్ నంబర్లు, బ్యాంక్ ఖాతాలు, ఆధార్ కార్డు తదితర వివరాలు సైబర్ నేరగాళ్ల చేతికి చిక్కితే మరింత ప్రమాదం ఏర్పడుతుందని ఆయన హెచ్చరించారు.ఇట్టి వివరాలు సైబర్ నేరస్తులకు చిక్కకుండా రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.అదే విధంగా అవసరం లేని వివరాలను ఈ సర్వేలో సేకరిస్తున్నారని, కొన్ని ప్రశ్నల వల్ల వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగే అంశాలను బహిర్గత పర్చాల్సిన అవసరం లేదని కోర్టులు సైతం చెప్పిన విషయాన్ని ఆయన గుర్తు చేసారు. నాడు రేవంత్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వారే అన్నారు. వ్యక్తిగత సమాచారం ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు, ప్రైవసీ ఆక్ట్, ఆర్టికల్ 21 ప్రకారం వ్యక్తిగత సమచారం ఇవ్వాల్సిన అవసరం లేదని, కాని నేడు ముఖ్యమంత్రి అవగానే ఇదే రేవంత్ కుల గణన సర్వే సేకరణ కు సంబంధించి ప్రజలకు ఇబ్బ ందులు కలిగించే ప్రశ్నలను తక్షణమే తొలగించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కార్తీక పౌర్ణమి రోజు మంత్రి పర్యటన

### తెలంగాణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కోండ సురేఖ

**అగ్నిధార న్యూస్ (సంగారెడ్డి)** జిల్లా జహీరాబాద్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ బాధ్యుడు మాజీ మంత్రి డా, ఎ చేద్రశేఖర్,తెలిపిన వివరాల ప్రకారం ఉదయం:11:00 గంటలకు జహీరాబాద్ పట్టణం లోని మాజీ మంత్రి వర్యులు జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్ నివాసానికి జిల్లా ఇన్చార్జి మంత్రి, టి జి అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చేరుకుంటారు. అని పేర్కొన్నారు. అక్కడ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులతో, వివిధ మండలల ముఖ్య నాయకులతో కలిసి సమావేశం అవుతారు, ఆ తర్వాత జిల్లా ఇన్చార్జి మంత్రి గా దేవాదాయ శాఖ మంత్రి గా సంగారెడ్డి జిల్లా లో అతి పెద్ద శైవ క్షేత్రం గా విరాజిల్లుతున్న కేతకీ సంగమేశ్వర స్వామి దేవాలయం ను శివకేశవులకు ప్రీతికరమైన కార్తీక మాసం సందర్భంగా అందులో కార్తీక పౌర్ణమి రోజు ఉండటంలో , దేవాదాయ ,అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్థారు అని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరుకావాలని పేర్కొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలను ప్రభుత్వం విడుదల చేయాలి

### ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ ఎల్ మూర్తి




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి పట్టణ కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ ఎల్ మూర్తి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో కార్పోరేట్, ప్రైవేటు పాఠశాలలో సోషల్ వెల్ఫేర్, గిరిజన సంక్షేమ శాఖల సహాకారంతో బెస్ట్ అవైలబుల్ స్కీం కింద 9వేల మంది దళిత పిల్లలు ,6 వేలమంది గిరిజన పిల్లలు చదువుకుంటున్నారని అన్నారు. ప్రతి ఏటా ఫీజులు చెల్లించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా 175 కోట్లు చెల్లించకుండా దళిత గిరిజన విద్యార్థుల పట్ల తీవ్రవివక్ష పాటిస్తున్నదని ఆరోపించారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం 8నెలలు చెల్లించకపోగా ప్రజా ప్రభుత్వమని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్నా చెల్లించకపోవడం బాధ్యతారహిత్యానికి నిదర్శనమని అన్నారు. ప్రభుత్వం ఫీజులు చెల్లించకపోవడంతో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు పిల్లలకు వసతి ,భోజనాలు కూడా పెట్టలేకపోతున్నామని తమ గోడును వెల్లుబోసుకుంటున్నారు. ఈ స్కీం క్రింద చదువుతున్న విద్యార్థుల ఫీజులను తల్లిదండ్రులు చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి తక్షణం స్పంది బెస్ట్ అవైలబుల్ స్కీం కింద ప్రభుత్వం నుండి బకాయి పడ్డ 175 కోట్ల రూపాయలను చెల్లించే విధంగా ఆదేశాలు ఇవ్వాలని లేకపోతే రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని పూనుకుంటామని హెచ్చరించారు రాష్ట్రంలో గిరిజన, దళిత విద్యార్థులు ఉన్నత విద్యలో రాణించాలని దృక్పథంతో కార్పోరేట్ విద్యను అందించా లని తీసుకుని గత 20 సంవత్సరాల క్రితం తీసుకొచ్చిన ఈ స్కీం ద్వారా వేలాదిమంది విద్యార్థులు తమ చదువులు చదువుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం తారా సింగ్, జిల్లా నాయకులు జమాలుద్దీన్, రెహమాన్, సాయి అప్రోచ్, చరణ్, బాను, తదితరులు పాల్గొన్నారు.

## డిఆర్ యుసిసి మెంబర్ గా ఎండి తివారి



**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి:** ౕక్షిణ మధ్య రైల్వే సభ్యుడిగా డిఆర్ యుసిసి కమిటీ మెంబర్ గా పట్టణానికి చెందిన నారాయణ దాస్ తివారి నియమించినట్లు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ ఉత్తర్వులు జారీ చేశారు2024 నుంచి 2026 వరకు కొనసాగనున్నారని జనరల్ మేనేజర్ ఆ ఉత్తర్వులలో తెలిపారు. గతంలో కూడా నాలుగు సార్లు రైల్వే కమిటీ డి ఆర్ యుసిసి గా సేవలు అందించాన తివారిని ఐదోసారి కూడా ఈ పదవి వరించడం విశేషం. ఈ సందర్భంగా తివారి మాట్లాడుతూ.... నాపై నమ్మకంతో మరోసారి బాధ్యతలు అప్ప చెప్పినందుకు నా వంతుగా రైల్వే శాఖ అదేవిధంగా ప్రజా ప్రయోజనాల కోసం కృషి చేస్తానన్నారు. పెద్దపల్లి రైల్వే స్టేషన్ లో తెలంగాణ ఎక్స్ ప్రెస్, దక్షిణ ఎక్స్ ప్రెస్, సికింద్రాబాద్, నాగ్పూర్ ఎక్స్ ప్రెస్, వందే భారత్ ఎక్స్ ప్రెస్,, మైసూర్ జైపూర్, ఎక్స్ ప్రెస్, మరికొన్ని ఎక్స్ ప్రెస్, ఆగుటకు కృషి చేస్తా అన్నారు. పెద్దపల్లి రైల్వే స్టేషన్ నూతన అంగులతో సుంద్రీకరణ చాలా రకాల అభివృద్ధి కొరకు పెద్దపల్లి రైల్వే స్టేషన్ అభివృద్ధి తెలిపారు. ఎలాంటి సమస్యలు ఉన్న ఫోన్ నెంబర్ 9441441020. ఫోన్ చేయాలని సూచించారు.

# ఆచంచల జాతీయవాది నేహురు

### గొప్ప వారిని స్ఫూర్తిగా తీసుకొని యువత లక్ష్యాలను సాధించాలి
### సింగిల్ విండో డైరెక్టర్ నీలవర్ధన్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** అచంచల జాతీయవాది పండిట్ జవహర్లాల్ నెహ్రూ, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, మహోన్నత రాజకీయ నాయకుడు, ప్రసిద్ధ రచయిత, శాంతిదూత జవహర్లాల్ నెహ్రూ 'చాచా నెహ్రూ'గా ప్రఖ్యాతి గాంచాడు. ప్రపంచశాంతి సంధాత, నిస్వార్ధ ప్రజా సేవకుడైన జవహర్లాల్ నెహ్రూ భారతమాత ముద్దుబిడ్డలలో ఒకరుఅని కాంగ్రెస్ సీనియర్ నాయకులు సింగల్ విండో డైరెక్టర్ నీలవర్ధన్ రెడ్డి అన్నారు. నవంబర్ 14 నెహ్రూ జయంతి అయినా బాలల దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత గొప్ప వారిని స్ఫూర్తిగా తీసుకొని ఎదగాలిఅన్నారు.

నెహ్రూ ఒక ఉన్నత కుటుంబంలో1889 నవంబర్ 14 నా అలహాబాద్ లో మోతిలాల్ నెహ్రూ స్వరూపారాణి దంపతులకు జన్మించాడని చిన్నప్పుడు ఆయన విద్యాభ్యాసము ఇంట్లోనే ప్రైవేట్ ఉపాధ్యాయుల ద్వారా జరిగిందని, 15 సంవత్సరాల వయసు వచ్చాక లండన్ లండన్ వెళ్లి కింబ్రిడ్జ్ విశ్వవిద్యాలయంలో ప్రకృతి శాస్త్రము, న్యాయ శాస్త్రము అభ్యసించి 1912లో ఇండియాకు తిరిగి వచ్చి, స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నాడని, గాంధీకి అతి దగ్గరాగాచేరువై, స్వాతంత్రం అనంతరం, భారత ప్రధానిగా నియమితులు అయ్యారని, ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, దేశంలోని యువకులు మరియు విద్యార్థులు పాఠశాల దశ నుంచి గొప్ప వారిని స్ఫూర్తిగా తీసుకొని, వివిధ రంగాల్లో రాణించాలని, విద్యార్థిదశ నుంచి నాయకత్వ లక్షణాలను అలవా చేసుకోవాలని ఆయన అన్నారు.

# అర్జీ1జిఎం కార్యాలయంలో బొగ్గునాణ్యతవార్షికోత్సవాలు



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని :** బొగ్గు నాణ్యత వారోత్సవాలను పురస్కరించుకొని ఆర్జీ-1 జియం కార్యలయం నందు నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్జీ. 1 జియం లలిత్ కుమార్ హాజరయి ముందుగా బొగ్గు నాణ్యత జెండా ఆవిష్కరణ చేసారు, అనంతరం జియం ఆఫీసుఉద్యోగులందరిచే ప్రతిజ్ఞ చేయించారు అనంతరం జియం లలిత్ కుమార్ మాట్లాడుతూ... బొగ్గు నాణ్యత ఆవశ్యకతను నాణ్యత లోపించినచో జరుగు విపత్కర పరిస్థితిని, నాణ్యతను పెంపొందించే చర్యలను సవిరముగా అవగాహన కల్పించారు. వినియోగ దారులకు నాణ్యత విషయంలో తేడా లేకుండ బొగ్గు సరాఫరా చేయలని దీనిలో ప్రతి అధికారి, సూపర్ వైజర్, ఉద్యోగులు భాద్యతతో మెలిగి నాణ్యత విషయంలోరాజీపడ కూడదని తెలిపారు. కార్యక్రమములో ఎఐటియుసి బ్రాంచి సెక్రటరీ అరెల్లి పోషం, యస్.ఓ.టు జి.యం గోపాల్ సింగ్ ఏరియా ఇంజనీర్ డివి రావు, ఏజంట్ చిలుక శ్రీనివాస్, డి జి ఎం క్వాలిటి సాయి ప్రసాద్, ఎన్విరాన్మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, ఆంజనేయులు, రవీందర్ రెడ్డి, హన్మంతరావు ఉద్యోగులు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాంజీ సత్పాల్ జయంతి



**అగ్ని ధార న్యూస్ (వాంకిడి):** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి బుద్ధ విహార్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తండ్రి రాంజీ సత్పాల్ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారతీయ బౌద్ధ మహా సభ ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కార్ హాజరై సత్పాల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తండ్రి అయినటువంటి రాంజీ సత్పాల్ సేవలు మరువలేనివి అన్నారు. 1848 సంవత్సరంలో జన్మించిన రాంజి సత్పాల్ మిలిట్రి సుబేదార్ గా పనిచేసి ఆ కాలంలో ఎదుర్కొన్న అంటరానితనం నుండి తన సమాజాన్ని బయటపడేయడానికి తన 14వ కొడుకు అయిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని ఉన్నత చదువులు చదివించి జరిగిందని అన్నారు,భారత రాజ్యాంగ రచయితగా తీర్చిదిద్దిన తీరు మనందరికీ ఆదర్శనీయమని కొని యా డు తూ, ప్రతి ఒక్కరూ రాంజీ సత్పాల్ ని ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని కోరారు. అనంతరం బిఎస్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వినేష్ ఉప్రే,మండల అధ్యక్షులు జైరాం ఉప్రే, రాంజీ సత్ఫాల్ జీవిత చరిత్ర పై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బౌద్ధ సమాజ్ అధ్యక్షులు ఆర్ ప్రసాద్ మహాత్మా, విజయ్ ఉప్రే, వర్షపాస్ కమిటీ అధ్యక్షులు ప్రశాంత్, అంబేద్కర్ సంఘం నాయకులు రోషన్ ఉప్రే,ప్రతాప్ రాంటేకే,అరుణ్ మహుల్కార్, బల్వంత్ ఉప్రే,సురేష్, శివాజీ ,మనోజ దుర్గం,అజయ్ దుర్గం,సంతోష్ దుర్గం,చంద్రమని ,దిలీప్,నూతన్,రమేష్,రితేష్, తుకుడు,అరుణ్ జాడే,పాల్గొన్నారు.

## చిల్డన్స్ డే సందర్బంగా పిల్లలకు ప్లేట్ల పంపిణీ



**అగ్ని దార న్యూస్,(రామగుండం):** చిల్డ్రన్స్ డే సందర్భంగా పలు ప్రభుత్వ పాటశాలలలోని పేద విద్యార్థులకు అవసరమైన వస్తు సామగ్రిని అందచేస్తూ పలువురు సేవా దృక్పథాన్ని చాటుతున్నారు సామజిక కార్యకర్తలు బజరంగ్ లాల్ అగర్వాల్, దుర్గం ట్రస్ట్ చైర్మన్ దుర్గం శేఖర్. గురువారం అదిలాబాద్ జిల్లా గుడిహ త్నూర్ మండలం మన్నూర్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో చదువుతున్న 225 విద్యార్థులకు 225 ప్లేట్లను వారు అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేసేందుకు వీలుగా ఉండేందుకు ఇచ్చినట్లు తెలిపారు. సామాజిక కార్యకర్త బజరంగ్లాల్ 125 ప్లేట్లు, దుర్గం ట్రస్ట్ చైర్మన్ దుర్గం శేఖర్ 100 ప్లేట్ లను అందచేసి ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా దాతలను ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల సౌలభ్యం కోసం సేవా కార్యక్రమాలను చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. నిరుపేద పిల్లలకు ఎటువంటి అవసరమున్నా తమ వంతుగా సహకారం అందిస్తామని దాతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విలేకరుల సంఘము జిల్లా అధ్యక్షులు బేత రమేష్, విజయ్ కేతాన్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయు లు సంతోష్, సోనేరావు, సోపాన్, బాపూరావు,లలితా ఉపాధ్యాయురాలు ఉపాధ్యాయులు ఉపాధ్యారాళ్లు పాల్గొన్నారు

## ఘనంగా నెహ్రూ జయంతి వేడుకలు



**అగ్ని ధార న్యూస్ (ఆమనగల్లు):** మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలు గురువారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తెల్లమల్ల జగన్ ఆధ్వర్యంలో ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మండల అధ్యక్షుడు జగన్ మాట్లాడుతూ మొదటి ప్రధానమంత్రిగా జవహర్ లాల్ నెహ్రూ భారతదేశాన్ని ఎంతో అభివృద్ధి చేశారని, నేటి యువత ఆయన చరిత్రను తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అబ్దుల్ ఖాదర్, పులికంటి మైసయ్య, ఏంగాలి ప్రసాద్, జంతుక యాదయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అండేకర్ రాజశేఖర్, పట్టణ అధ్యక్షుడు వస్పూల శ్రీకాంత్, సురేష్ నాయక్, అబ్దుల్ కరీమ్, దేవరశెట్టి మహేష్, పూసలి సత్యం, పరమేష్, కిషన్, నర్సింహా, ఫిరోజ్, శివ ఉన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



**అగ్ని ధార న్యూస్ (ఆమనగల్లు):** ఆమనగల్లు పట్టణ కేంద్రంలో శుక్రవారం 14 తేదీన బాలల దినోత్సవం సందర్భంగా కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎస్.ఎస్.సి విద్యార్థులు కలెక్టర్ గా పూజ, డిఈఓ గా శివాని, ఎంఈఓ గా శిరీష, ఎస్ఓ గా హరిక సబ్జెక్టు వారిగా విద్యార్థులు విధులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## జిఎం కమిటీ మెంబర్ కు సన్మానం.



**అగ్నిధార(రామగిరి మండలం):** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రామగుండం అర్జీ త్రీ పరిధిలో జిఎం కమిటీ మెంబర్ గా నియమితులైన రామారావును ఘనంగా సన్మానించారు.రామగిరి మండలం రామగుండం ఆర్జీ త్రీ ఏ.పీ.ఏ ఏరియా జిఎం కమిటీ మెంబర్ గా నియమితులైన ఐఎన్టియుసి నాయకుడు ఓసిపి టూ సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న ఎల్లంకి రామారావు కి తోటి కార్మికులు పన్నూరు విన్నీ బ్యాంకెట్ హాల్ లో పూలమాలలు, శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సన్మాన కార్యక్రమంలో పుట్ట రాజయ్య,సారం చంద్రశేఖర్,కన్నోజు శ్రీధర్, నడిపెల్లి ప్రదీప్ రావు,ఆది శ్రీనివాస్,మేకల మారుతి యాదవ్,రాజేందర్ సింగ్ ఠాకుర్,తాటి సదన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్ :** మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల మహమ్మదాబాద్ లో గురువారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు చెప్పడంతో పాటు, కలెక్టర్, డీఈవోగా, పాఠశాలకు రావడం పలువురిని ఆకట్టుకుంది. విద్యార్థులే ఉపాధ్యాయులుగా చక్కటి పాఠశాలను బోధించారు. కలెక్టర్గా రుతిక, డీఈవోగా సాక్షి, పాఠశాలను సందర్శించి పరిశీలించడం, తనిఖీలు చేయడం ఆకట్టుకుంది. అలాగే పాఠశాల హెచ్ఎంగా శివానితో పాటు ఉపాధ్యాయులుగా ఇతర విద్యార్థులు వ్యవహరించారు. ఇన్చార్జి హెచ్ఎం నీలకంఠం విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఆపిల్ కిడ్స్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



**అగ్నిధార న్యూస్ కామన్పుర్ :** స్థానిక మండల కేంద్రంలో గల ఆపిల్ పాఠశాలలో బాలల దినోత్సవ సందర్భంగా విద్యార్థి విద్యార్థులకు అంబిషన్ డే జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమాల్లో చిన్నారులు భవిష్యత్తులో ఏమి కావాలనుకుంటున్నారో ఆ వేషధారణలో పాఠశాలకు విచ్చేసినారు చాలామంది విద్యార్థి విద్యార్థులు సోల్జర్స్ మరియు డాక్టర్స్ ఇంజనీర్స్ టీచర్స్ పోలీస్ ఐఏఎస్ వేషధారణలో రావడం జరిగింది అదేవిధంగా గత సంవత్సరం ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో వచ్చినటువంటి 3000 రూపాయలు వాటికి పాఠశాల 2000 రూపాయలు కలిపి కమాన్పూర్ గ్రామస్తులు సుమన్ రెండు కాళ్లు లేనందున నగదు ఐదువేల రూపాయలు సుమన్ తల్లి కి కమాన్పూర్ పి ఎస్ సి చైర్మన్ ఇనగంటి భాస్కరరావు మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పిన్ రెడ్డి కిషన్ రెడ్డి ప్రభుత్వం డాక్టర్ స్వాతి సీనియర్ పాత్రికేయులు జబ్బర్ ఖాన్ పాఠశాల కరస్పాండెంట్ చదువు వెంకట్ రెడ్డి, విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయ బృందం కలిసి వారికి ఐదు వేల రూపాయలు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు ప్రిన్సిపాల్ రాజమణి భూలక్ష్మి గౌతమి రాసవి జేబా ఫౌజియా చామంతి పాల్గొన్నారు

## సహకార వారోత్సవాలు..!



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** సహకార వారోత్సవాల్లో భాగంగా గురువారం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయం పై పిఏసిఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కరరావు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చిందం తిరుపతి, సీ. ఈ. వో తిమ్మారాజు సంతోష్, సిబ్బంది పాల్గొన్నారు.

## పాలమూరు అధ్యయన వేదిక ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** వనపర్తి జిల్లా కేంద్రంలోని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనం బండారు నగర్ లో బుధవారం పాలమూరు అధ్యయన వేదిక ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో వక్తగా ఏం. రాఘవాచారి పలువురిని అభిప్రాయాలు చెప్పమనిసూచించారు.ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరైన వనపర్తి జిల్లా స్వర్ణకార సంఘం మాజీ అధ్యక్షుడు కొండోజు గోపీనాథ్ మాట్లాడుతూ కార్పొరేట్ వ్యాపార సంస్థల వల్ల చిన్న వ్యాపారులు, వీధిన పడుతున్నారని, ముఖ్యంగా తమ కులవృత్తులైన, కమ్మరి, కంసాలి, స్వర్ణకార,వడ్రంగి, వంటివృత్తులు కనుమరుగు అవుతున్నాయని వాటిలో జీవనాధారంలేక ఇతర వృత్తుల్లోకి వెళ్లిపోతున్నారని, సాంస్కృతిక సాంప్రదాయాలకు నిలయమైన తెలంగాణలో కార్పొరేట్ విధానం వల్ల బతుకులు ఆగమవుతున్నాయని, ప్రభుత్వాలు మేధావులు గమనించి వ్యవస్థలలో ఉన్నటువంటి లోపాలను సరి చేయాలని ఆయన మాట్లాడారు.

# కాకతీయ పాఠశాలలో చిల్డ్రన్స్ డే సెలబ్రేషన్స్



**అగ్నిధార న్యూస్ మంథని :** భారతదేశ మొట్టమొదటి ప్రధానమంత్రి పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదిన సందర్భంగా గురువారం రోజున కాకతీయ పాఠశాలలో చిల్డ్రన్స్ డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంథని ఎమ్మార్వో రాజయ్య , స్టేట్ రిసోర్స్ పర్సన్ భరత్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ...ఇలాంటి పాఠశాలలో మీరందరూ చదవడం గర్వకారణమని, మీకు ఏ సమస్య ఉన్నా దాన్ని ధైర్యంగా ఎదుర్కోవాలని, అనుకూల వైఖరిని కలిగి ఉండి సర్వతోముఖాభివృద్ధి సాధించాలని కోరారు. అదేవిధంగా భరత్ రెడ్డి మాట్లాడుతూ...వచ్చే విద్యా సంవత్సరం కూడా పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. మహనీయులను ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని కోరారు.ఈ సందర్భంగా గత సంవత్సరం 10 జిపిఎస్ సాధించిన నలుగురు విద్యార్థిని విద్యార్థులకు ఒక్కొక్కరికి పదివేల రూపాయల చొప్పున ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. అదేవిధంగా ఈ ఉత్తమ ఫలితాలకు సహకరించిన ఉపాధ్యాయులకు ప్రోత్సాహక బహుమతిగా ఒక్కొక్కరికి రూపాయలు 40000 చొప్పున అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సార్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ... ఇలాంటి ఉత్తమ ఫలితాలు సాధించడం మా పాఠశాలకే గర్వకారణమని వచ్చే విద్యా సంవత్సరం కూడా ఇంతకంటే మెరుగైన ఫలితాలు సాధిస్తామని తెలియజేస్తూ పిల్లలందరికీ బాల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పిల్లల యొక్క సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు రవి కిరణ్ రెడ్డి , శ్రావణ్ రెడ్డి, స్రవంతి, పావని , పోషకులు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలే లక్ష్యంగా పనిచేయాలి



**అగ్ని ధార న్యూస్ ( కల్వకుర్తి) :** వెల్దండ మండల భారతీయ జనతా పార్టీ సంస్థ గత ఎన్నికల కార్యాశాల (వర్క్ షాప్) వెల్దండ బిజెపి కార్యాలయంలో నిర్వహించడం జరిగింది సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా సంస్థాగత ఎన్నికల కన్వీనర్ మొగిలి దుర్గాప్రసాద్ హాజరై మాట్లాడుతూ, సంస్థ గతంగా పార్టీ బలపడినప్పుడే బూతులు విజయం దక్కుతుందని, రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు నాయకులు కృషి చేయాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు నీరుకంటి రాఘవేందర్ గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ ఎన్నం శేఖర్ రెడ్డి, మండల అధ్యక్షులు కురుమిద యాదగిరి, బాలస్వామి, జంగయ్య యాదవ్, రాజేందర్ రెడ్డి, మోహన్ రెడ్డి, శ్రీనివాసచారి,విష్ణు,పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబ సభ్యులకు పరామర్శ



### మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి

**అగ్నిధారన్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సింగల్ విండో మాజీ డైరెక్టర్ తిరుమణి కృష్ణయ్య గౌడ్ తల్లి తిరుమణి రాంచంద్రమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఇట్టి విషయం స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న మండల కాంగ్రెస్ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి , సింగల్ విండో చైర్మన్ గట్ల కేశవరెడ్డి ,గ్రామానికి చేరుకొని మృతదేహారి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులు ఓదార్చడం జరిగింది ఈ కార్యక్రమంలో, మాజీ సింగల్ విండో చైర్మన్ అంజయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ మల్లికేడి అంబాజీ, వెంకటాపూర్ మాజీ సర్పంచ్ పి రమేష్ యాదవ్ ,మాజీ ఉపసర్పంచ్లు, బి నర్సింలు, ఎం.ఏ అజీజ్, మండల్ కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎం.డి. ఆరిఫ్ సీనియర్ నాయకులు సి వెంకట్ రెడ్డి ఏ.వెంకట్ రెడ్డి, పి.దషరథం, ఏ రవీందర్ గౌడ్, సి లింగం యాదవ్, ఎండీ యూసుఫ్, టి శ్రీనివాస్ గౌడ్,ఎల్ మల్లేష్, వద్దే రాజు, ఎస్ శ్రీను, యువ నాయకులు పులిజాల విష్ణు, చింతకాయల లక్ష్మణ్, పాండు, వెంకటయ్య, తిరుపతయ్య గౌడ్, యాదగిరి ,తదితరులు పాల్గొన్నారు

# నాణ్యత లోపాలు - గుట్టు చప్పుడు కాకుండా పనులు

- డ్రైనేజీ పేరిట రోడ్లను కుదించుట సరైనది కాదు
- కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ కాళేశ్వర దేవస్థానం చైర్మన్ మోహన శర్మ



**అగ్నిధార న్యూస్ మంథని :** 60ఫీట్ల రోడ్డును 24 ఫీట్లకు కుదించుడు ఏమిటని, ఇదేనా స్మార్ట్ సిటీ అని అంటూ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాళేశ్వరం దేవస్థానం మాజీ చైర్మన్ అవధాని మోహన్ శర్మ ఒక ప్రకటనలో మండిపడ్డారు.గత 15 రోజులుగా జరుగుతున్న అండర్ గ్రౌండ్ ఓపెన్ డ్రైనేజీ లలో సరైన పర్యవేక్షణ లేక అనేక అవకతవకులు జరుగుతున్నాయని స్థానిక మంథనిలో 20 కోట్ల రూపాయలతో ,పోచమ్మ వాడలోని వాటర్ ట్యాంకు, ఓపెన్ డ్రైవ్ తో పాటు అండర్ డ్రైనేజీ పనులలో అవినీతి అవకతవకలు జరుగుతున్నాయని మంథనికి కేటాయించిన పనులలో స్థానిక కొందరు లీడర్లు, లోకల్ కాంట్రాక్టర్లను కాదని భూపాలపల్లి, హైదరాబాద్, వరంగల్ నుండి రప్పించి గుట్టు చప్పుడు కాకుండా , బదనం కాకూడదని ఉద్దేశంతో కాంట్రాక్టు పనులను కమిషన్ కోసం అప్పగించి పనులు చేయించడం జరుగుతుందని తెలిపారు.మంథని ఆర్డీవో కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ఆర్ అండ్ బి రోడ్డు పనులను చేస్తూ 60 ఫీట్ల రోడ్డు 24 ఫీట్లకు తగ్గించి ఓపెన్ డ్రైనేజీ పనులను చేస్తున్నారని మిగిలిన ఓపెన్ ల్యాండ్ గుంటల కింద అమ్ముకోవడం కోసం 24 ఫీట్లకు తగ్గించి సిసి రోడ్లు తవ్వి డ్రైనేజీలు కట్టడం జరుగుతుందని అన్నారు. ఇట్టి పనులలో ఏ అధికారుల పర్యవేక్షణ లేకుండా చేస్తున్నారని ,జిల్లా కలెక్టర్ , స్థానిక మంత్రి దృష్టి సారించి నాణ్యత కలిగిన పనులు జరిగేలా చూడాలని ఈ సందర్భంగా కోరారు.

# పది నెలల్లో 35 వేల కోట్ల పెట్టుబడులు

- 51 వేల మందికి ఉద్యోగావకాశాలు
- ఫార్మా, లైఫ్ సైన్సెస్ రంగంపై మీడియా కాన్ఫరెన్స్
- ఐటీ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు



**అగ్నిధార న్యూస్ మంథని :** రాష్ట్రంలో తమ ప్రభుత్వం ఏర్పడి ఇంకా ఏడాది పూర్తి కాకుండానే లైఫ్ సైన్సెస్, ఫార్మా రంగాల్లో భారీ పెట్టుబడులను ఆకర్షించి అద్భుత విజయాలు సాధించినట్టు ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు వెల్లడించారు.మంగళవారం దేశ ప్రథమ ప్రధాని, ప్రజాస్వామ్య దార్శనికుడు పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా హైటెక్ సిటీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దీనికి సంబంధించిన వివరాలు వెల్లడించారు. పది నెలల కాలంలో రూ.35,820 కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయని ఆయన తెలిపారు.141 దేశీయ, బహుళ జాతి కంపెనీలు ఔషధ, టీకాలు, లైఫ్ సైన్సెస్, పరిశోధన రంగాల్లో నిర్మాణాలు మొదలు పెట్టడం, పూర్తి చేసుకుని ఉత్పాదన మొదలు పెట్టే దశల్లో ఉన్నాయని చెప్పారు. విస్తరణ పనులు చేపట్టన కంపెనీలు ఉత్పాదన ప్రారంభించాయని వివరించారు. ఇవన్నీ పూర్తి అయితే 51,086 మందికి ఉద్యోగాలు దొరుకుతాయని, మరో లక్షన్నర మందికి పరోక్ష ఉపాధి లభిస్తుందని శ్రీదర్ బాబు వెల్లడించారు. దేశంలో ఫార్మా, లైఫ్ సైన్సెస్ రంగాల్లో కొత్త కంపెనీలకు హైదరాబాద్ కేంద్ర బిందువు అయిందని తెలిపారు. రాష్ట్రంలో ఒకే చోట కాకుండా పలు ప్రాంతాల్లో ఫార్మా క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.ఈ పరిశ్రమల్లో ఆధునిక కాలుష్య నియంత్రణ ప్లాంట్లు ఏర్పాటు చేసేలా అనుమతులు ఇచ్చినప్పుడే నిబంధనలు విధించనున్నట్లు వివరించారు.ఏషియాలోనే మూడో అతి పెద్దదైన జపాన్ కు చెందిన టకెడా లైఫ్ సైన్సెస్ సంస్థ స్థానిక బయోలాజికల్ ఇ (బీఈ) తో కలిసి ఏటా 5 కోట్ల డెంగ్యూ వ్యాక్సిన్లు ఉత్పత్తి చేస్తుందని శ్రీధర్ బాబు తెలిపారు.వీటిని ప్రపంచవ్యాప్తంగా సరఫరా చేస్తుందని చెప్పారు. ప్రపంచంలోనే అతి పెద్ద పశు వైద్య సంస్థ జోయెటిస్ ఇటీవలే జిసిసి ని ప్రారంభించిందని వెల్లడించారు. ప్రపంచంలోనే అతి పెద్ద బయోటెక్నాలజీ కంపెనీ యామ్ జెన్ 3,000 మందికి ఉద్యోగులను నియమించుకునే జిసిసిని ప్రారంభించిందని వివరించారు.జోయెటిస్, యామ్ జెన్ సంస్థలు సిఎం రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనలో ఒప్పందాలు చేసుకుని అతి కొద్ది కాలంలోనే జిసిసి సెంటర్లను ఏర్పాటు చేసాయని శ్రీధర్ బాబు వెల్లడించారు.రెండు నెలల్లో లైఫ్ సైన్సెస్ పాలసీ ప్రకటన వచ్చే రెండు నెలల్లో లైఫ్ సైన్సెస్ కంపెనీలు నెలకొల్పేందుకు ముందుకొచ్చే సంస్థలకు భూ కేటాయింపులు, ప్రోత్సాహకాలకు సంబంధించిన విధాన ప్రకటన సిఎం రేవంత్ రెడ్డి చేస్తారని శ్రీధర్ బాబు తెలిపారు. దేశంలోని ఏ రాష్ట్రం కూడా దీనికి సంబంధించిన పాలసీ రూపొందించలేదని తెలిపారు.ప్రజల డిమాండ్లు నెరవేర్చాకే భూసేకరణ చేపడతాంఫార్మా క్లస్టర్ల భూ సేకరణలో ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరిస్తుందని శ్రీధర్ బాబు వెల్లడించారు. ప్రజల అభిప్రాయాలను గౌరవించి, వారు అంగీకరించిన తర్వాతే పనులు చేపడతామని చెప్పారు. సమస్యలేమైనా ఉంటే రైతులు అధికారుల ముందు వెల్లడించాలని శ్రీధర్ బాబు కోరారు. ప్రతిపక్షాల కుట్రలకు, రెచ్చగొట్టే చర్యలకు ప్రభుత్వం భయపడదని హెచ్చరించారు. పదేళ్ల కాలంలో తామెన్నడూ అధికారుల పైన దాడులకు ఉసిగొల్పే కుట్రలకు పాల్పడలేదని తెలిపారు.అభివృద్ధిని అడ్డుకోవాలని చూసే ఏ శక్తినీ ఉపేక్షించబోమని ఆయన పేర్కొన్నారు.మీడియా సమావేశంలో ఐటీ, పరిశ్రమల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, లైఫ్ సైన్సెస్ విభాగం డైరెక్టర్ శక్తి నాగప్పన్, టీజీఐఐసి సిఇఓ మధుసూదన్ లు పాల్గొన్నారు.

# నాణ్యమైన బొగ్గు సరఫరా మన కర్తవ్యం.

### అర్జీ శ్రీ జి.ఎం:నరేంద్ర సుధాకరరావు.





**అగ్నిధార(రామగిరి మండలం) :** పెద్దపల్లి జిల్లా రామ గిరి మండలం రామగుండం అర్జీ శ్రీ లో వినియోగదారులకు నాణ్య మైన బొగ్గును సరఫరా చేయటం మన కర్తవ్యంగా భావించాలని అర్జీ శ్రీ అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు.సింగరేణి వ్యాప్తంగా ఈ నెల 14 నుండి 20 వ తేది వరకు నిర్వహిస్తున్నా బొగ్గు నాణ్యత వారోత్సవాలను అర్జీ శ్రీ అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా జిఎం కార్యాలయ ఆవరణలో సింగరేణి నాణ్యత పథకాన్ని ఆవిష్కరించారు.తదుపరి సింగరేణి సంస్థ ఉద్యోగులందరికీ అవగాహణ కల్పించడం కోసం ముద్రించిన గోడ పత్రికలు, కరపత్రాలు ఆవిష్కరించారు. తదుపరి ఉద్యోగులందరం కలిసికట్టుగా బొగ్గు నాణ్యత పెంపుదలకు కృషి చేస్తామని,తద్వారా సంస్థ, తెలంగాణ రాష్ట్ర, దేశపురోభివృద్ధికి ఇతోధికంగా పాటుపడతామని అందుకు కంకణ బద్ధులమవుతామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుత పోటీ మార్కెట్లో ఇతర బొగ్గు సంస్థలకు దీటుగా సింగరేణి సంస్థ కూడా తన బొగ్గు నాణ్యత ప్రమాణాలను మరింతగా పెంచుకోవలసిన అవసరం ఇంతో ఉందని, నాణ్యమైన బొగ్గు ఉత్పత్తికి ప్రతి సింగరేణియుడు తన వంతు కృషి చేయవలసిన అవసరం ఉందని వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును సరఫరా చేయటం మన కర్తవ్యంగా భావించాలని అన్నారు. అప్పుడే వినియోగదారులకు సంపూర్ణ విశ్వాసాన్ని కలిగించటం సాధ్యమవుతుందని తెలియజేశారు.జిఎం కార్యాలయ ఉద్యోగులందరూ రోజు వారి విధి నిర్వహణలో భాగంగా సమయపాలన పాటిస్తూ నాణ్యతతో కూడిన సేవలను అందించాలన్నారు.నాణ్యత వారోత్సవాలను పురస్కరించుకొని ఏరియాలోని వివిధ గనులు,విభాగాలలో సంబంధిత విభాగతిపతులు ఈ ఉత్సవాలను ప్రారంభించి ఉద్యోగులందరికీ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం ప్రతినిధి టి.నాగేశ్వరరావు, ఫైనాన్స్ ఎజిఎం పి.శ్రీనివాసులు, ఎస్వోటుజిఎం బండి సత్యనారాయణ, ఏరియా సర్వే అధికారి డి.జనార్ధన రెడ్డి, సివిల్ డిజిఎం రాజేంద్ర కుమార్, నాణ్యత విభాగధిపతి బి.వి.సత్యనారాయణ, ఇంచార్జ్ పర్సనల్ విభాగపతి గుర్రం శ్రీహరి, ఎస్టేట్స్ అధికారి కె.ఐలయ్య,ఏరియా సెక్యూరిటీ అధికారి అబ్దుల్ షబ్బీరుద్దీన్, వివిధ విభాగాల అధిపతులు, అధికారులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

# బాలల దినోత్సవం సందర్భంగా 220 మంది బాలికలకు ప్లేట్లు అందజేత

### రాధా కృష్ణ ట్రస్టు చైర్మన్ దశరథ్ నాయక్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కడ్తాల్ మండల పరిధిలోని కస్తూరిబా రెసిడెన్షియల్ పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 220 మంది బాలికలకు స్టీల్ ప్లేట్లను ట్రస్ట్ చైర్మన్, మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి ప్రధానోపాధ్యాయులు అనిత ఉపాధ్యాయుల సమక్షంలో బాలికలకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ దశరథ్ నాయక్ మాట్లాడుతూ, నేటి బాలలే రేపటి పౌరులు కావాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నటువంటి విద్యార్థిని విద్యార్థులు పేద బడుగు బలహీన వర్గాలకు సంబంధించి వారు మాత్రమే చదువుకుంటారని వారికి తమ ట్రస్ట్ ద్వారా సహాయం చేయడం తమకెంతో ఆనందాన్ని ఇస్తుందని తెలిపారు. ఈ సదుపాయాలను ఉపయోగించుకొని విద్యార్థినిలు ఉన్నత స్థాయికి ఎదిగి రానున్న రోజుల్లో వారు కూడా బడుగు బలహీన వర్గాలకు ఏదో ఒక రకంగా సహాయం చేయాలని సూచించారు. అనంతరం సరదాగా విద్యార్థులతో కాసేపు వారి సాధకబాధకాలను పంచుకున్నారు. తమకు ఏ రకమైనటువంటి ఇబ్బందులు వచ్చిన తీర్చడానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఉందన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో, పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి డైరెక్టర్ సేవ్య నాయక్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ ఏఎంసీ మాజీ డైరెక్టర్ లాయక్ అలీ నాయకులు మంగళపల్లి నరసింహ లక్ష్మణాచారి పాండు రామచంద్రయ్య వెంకటేష్ శ్రీకాంత్ శ్రీను రాజు జగన్ నాయకులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో ఘనంగా జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలు

### మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండల కేంద్రంలో స్వతంత్ర భారత రూపశిల్పి భారతదేశ తొలి ప్రధాని పండిత్ శ్రీ జవహర్ లాల్ నెహ్రూ జయంతి నీ పురస్కరించుకొని మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో,ఆయన జయంతి మనం జాతీయ బాలల దినోత్సవం గా జరుపుకోవడం ఆనాయితీగా వస్తుంది. బాల,బాలికలందిరికి బాలల దినోత్సవశుభాకాంక్షలుపిల్లలను జాతి సంపదగా భావించాలన్న పండిట్ నెహ్రూ ఆకాంక్షల మేరకు నేటి పిల్లలను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలన కోరుకుంటూ తలకొండపల్లి మండల కేంద్రంలో నెహ్రూ సేవలను స్మరిస్తూ వారికి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, రాష్ట్ర కిసాన్ సెల్ నాయకులు మోహన్ రెడ్డి, అసెంబ్లీ సోషల్ మీడియా ఇన్చార్జ్ అజీమ్, డిసిసి కార్యదర్శి రవీందర్ యాదవ్, మైనారిటీ మండల అధ్యక్షులు ఆరిఫ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శేఖర్, బాలరాజ్, తుమ్మ నరసింహా, శ్రీను, సురేష్, యాదగిరి ,గణేష్, మైసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పశు వైద్య శిబిరాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసు కోవాలి

**అగ్నిధారన్యూస్ “(సంగారెడ్డి)”)** సంగారెడ్డి జిల్లా ఝరసంగం మండల పరిధిలోని చిలమామిడీ గ్రామంలో పశు గణాభివృద్ధి సంస్థ , పశుసంవర్ధక శాఖ , డి డి.స్ . కృషి విజ్ఞాన కేంద్రం వారి ఆధ్వర్యం లో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఝరసంగం మండల పశు వైద్యధికారి డా. హర్ష వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ లింగ నిర్ధారిత విర్యం వల్ల ఆడ దూడలు పుట్టేలా చేసి పాడి రైతులు ఆదాయం పొందాలి, గోపాలమిత్ర సేవలు వినియో గించుకోవాలని పశువులు రోగాల బారిన పడకుండా ముందు జాగ్రత్తగా టీకాలు చేసుకోవాలని అన్నారు. కృషి విజ్ఞాన కేంద్రం పశు సంవర్తక శాస్తవేత్త డాక్టర్ కైలాష్ మాట్లాడుతూ పాల ఉత్పత్తి పెంచుకోవాలని మీ పాడి పశువులు అభివృద్ధి చెందాలి అందుకోసం పోషకాలు గల మేత దానా , మినరల్ మిక్చర్ పశువులకు అందించాలి అని అన్నారు ఈ శిబిరం లో గర్భకోశ చికిత్సలు సాధారణ చికిత్సలు కృత్తిమ గర్భధారణ, దూడలకు నట్టాల నివారణ చేసారు పాడి రైతులకు మినరల్ మిక్సర్



పంపిణీ చేసినారు ఈ కార్యక్రమంలో సిబ్బంది గోపాలమిత్ర సూపర్వైజర్ అర్జునయ్య మరియు %బూ% శివ కుమార్ , కృష్ణ, రాములు గోపాలమిత్ర లు రమేష్, శ్రీకాంత్ శివకుమార్ అశోక్ , శ్రీనివాస్ మరియు 80 పాడి రైతులు పాల్గొన్నారు

# బోనస్ ను బోగస్ చేసిన రేవంత్ రెడ్డి సర్కార్



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్:** మహమ్మదాబాద్ :రైతులు పండించిన వరి ధాన్యానికి బోనస్ ఇస్తానని ప్రకటించి బోనస్ ఇవ్వకుండా రైతులకు బోగస్ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి సర్కార్ గద్దెనెక్కినాక సన్న రకానికి మాత్రమే బోనస్ అంటూ రైతులను నట్టేట ముంచిందని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బాలవర్ధన్ రెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు అధికారంలోకి రాకముందు ప్రతి రైతు పండించిన వరిధాన్యానికి మద్దతు ధరతో పాటు బోనస్ ఇస్తామని ప్రకటించి అధికారంలోకి వచ్చాక సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని, ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు.ముందు ప్రకటించిన హామీకి పంగనామం పెట్టారని దుయ్యబట్టారు. రైతులు పండించిన అన్ని రకాల వరిధాన్యానికి రూ. 500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనియెడల బి ఆర్ఎస్ పార్టీ తరఫునరైతుల తో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని వెంటనే ప్రభుత్వం అన్ని రకాల వడ్లకు బోనస్ ప్రకటించి రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని అన్నారు. అలాగే వర్షాకాలం పంటలు అయిపోయినఇంతవరకు ఒక రైతుకు కూడారైతు భరోసా ఇవ్వలేదని గారడి మాటలు చెప్పి రైతులందరినీ మోసం చేశారని రాబోవు రోజుల్లోప్రభుత్వానికి గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయని హెచ్చరించారు ఇప్పటికైనా అన్ని రకాల వరి ధాన్యానికి బోనస్ ప్రకటించి మద్దతు ధరతో కొని రైతులకు రైతు భరోసా వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మాజీ ప్రధాని వాజ్ పాయ్ జయంతి నాటికి కార్యాలయాన్ని సిద్ధం చేయాలి

## బిజెపి రాష్ట్ర కోశాధికారి బండారి శాంతి కుమార్



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** బుధవారం వనపర్తి జిల్లా కేంద్రం నాగవరం శివారులో నిర్మాణంలో ఉన్న భారతీయ జనతా పార్టీ జిల్లా పార్టీ కార్యాలయ నిర్మాణ పనులను బీజేపీ రాష్ట్ర కోశాధికారి బండారి శాంతి కుమార్ పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా గారి నిర్ణయంలో భాగంగా ప్రతి జిల్లా కేంద్రంలో పార్టీకి సొంత కార్యాలయం ఉండాలని వనపర్తి జిల్లా కేంద్రంలో నాగవరం శివారులో పార్టీ కార్యాలయం నిర్మాణ పనులను మొదలు పెట్టడం జరిగిందని నిర్మాణం 75/% పూర్తి అయ్యిందని డిసెంబర్లో 25 న పార్టీ వ్యవస్థాపకులు మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారి వాజ్ పాయ్ జయంతి సందర్భంగా నూతన జిల్లా పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం చేసుకునే విధంగా నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కాంట్రాక్టర్కు సూచనలు ఇవ్వడం జరిగింది. జిల్లా పార్టీ నిర్మాణ పనులను పరిశీలించిన వారిలో జిల్లా అధ్యక్షుడు డి నారాయణ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్ సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు మెంటే పల్లి పురుషోత్తం రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రమణ గారి వెంకటేశ్వర్ రెడ్డి ఉమ్మడి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ మయూరినాథ్ జిల్లా అధికార ప్రతినిధి మీడియా ఇన్చార్జి పెద్దిరాజు అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్ ఎస్ సి మోర్చా జిల్లా అధ్యక్షులు గంధం ప్రవీణ్ కుమార్ యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్, యువమోర్చా పట్టణ అధ్యక్షుడు అధ్యక్షులు ఎద్దుల రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఈశ్వర వృద్ధాశ్రమంలో సేవా కార్యక్రమాలు



**అగ్నిదారాన్యూస్ గోదావరిఖని:** గురువారం రోజు వాసవి స్కూల్ ఆధ్వర్యంలో నవంబర్ 14 చిల్డ్రన్స్ డే సందర్భంగా ఈశ్వర వృద్ధాశ్రమంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గోదావరిఖని ఏసీపి మడత రమేష్ చేతుల మీదుగా దుప్పట్లు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పి టి స్వామి స్కూల్ కరస్పాండెంట్ చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ పిల్లలకు సహాయం



**అగ్నిధారన్యూస్ న్యూస్ (ఎండ పల్లి) :** జగిత్యాల జిల్లా,ఎండ పల్లి మండలంలోని గుడిశెలపేట జిల్లా పరిషత్ హై స్కూల్ పిల్లలకుగోదావరిఖని వాస్తవ్యులైన పిన్నింటి రవీందర్ రెడ్డి - సరళ దంపతుల యొక్క మనవడు పిన్నింటి సమర్ రెడ్డి జన్మదినమును పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గొడిశెలపేటలో 85 మంది విద్యార్థినీ విద్యార్థులకు రూ? 50,000/- విలువ చేసే “ షూ”(పాద రక్షలు) అందజేయడం జరిగినది - కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కే జయ హెచ్ ఎమ్ మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కన్న సాయం చేసే చేతులు మిన్న అని దాతలను అభినందించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి చైర్మన్ లత మాట్లాడుతూ - పాఠశాలకు ఇలాగే దాతల సహకారము అందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమములో ఉపాధ్యాయులు మూగు హరినాథ శర్మ, ఆరెపల్లి కుమారస్వామి. నస్పూరి రాజేశం, పెందోట లలిత, జి రాంప్రసాద్, ఎమ్ కిషోర్ మరియు దాతల కుటుంబ సభ్యులు - పిన్నింటి శ్రీనివాస్ రెడ్డి, నరసింహారెడ్డి శారద, భారతి,పిన్నింటి రవీందర్రెడ్డి, వి.దేవేందర్ రెడ్డి. సరల రాప్రశాంతి, రేణుక విద్యార్థుల తల్లి దండ్రు తల్లిదండ్రులు కార్య' క్రమములో పాల్గొన్నారు .

# దళితులు సంఘటితమై పోరాడితేనే మనుగడ

## జిల్లా అధ్యక్షులు రవీందర్



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** దేశంలో దళితులు మనుగడ కోసం సంఘటితమై పోరాడాలని దళిత హక్కుల పోరాట సమితి (డి హెచ్ పి ఎస్) జిల్లా అధ్యక్షుడు ఏ. రవీందర్ పిలుపునిచ్చారు. గురువారం వనపర్తి సిపిఐ ఆఫీసులో డిహెచ్పిఎస్ సభ్యత్వ నమోదును ప్రారంభించారు. పలువురికి సభ్యత్వాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. దేశ వ్యవసాయ రంగ ఉత్పత్తిలో దళితుల శ్రమ అధికంగా ఉందన్నారు. వ్యవసాయ ఉత్పత్తి సంపదలో వారికి రావలసిన న్యాయమైన వాటా రావటం లేదన్నారు. అందుకే దేశంలో దళితులకు ఆర్థిక, రాజకీయ, సామాజిక హక్కుల రక్షణ, సామాజిక న్యాయం కల్పించాలన్నారు. కుల వివక్ష, కుల నిర్మూలన కోసం చర్యలు చేపట్టాలన్నారు. ఎస్సీ సబ్ ప్లాన్ దేశమంతా అమలు చేయాలన్నారు. ఎస్సీల అభివృద్ధికి కేటాయించిన నిధులను దారి మళ్లించకుండా వారి అభివృద్ధికి ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. అనేక సందర్భాల్లో పాలకులు ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించి దళితులకు అన్యాయం చేశారన్నారు. డిమాండ్ల సాధన కోసం దేశంలో రాష్ట్రంలో దళితులు సంఘటితమై పోరాడాలన్నారు. డిహెచ్పిఎస్ లో గ్రామ గ్రామాన దళితులు సభ్యత్వం తీసుకొని సంఘాలను బలోపేతం చేసుకోవాలన్నారు. ఇందుకోసం అఖిలభారత దళిత హక్కుల ఉద్యమం (ఏఐ డిఆర్ఎం) రెండవ జాతీయ మహాసభలు జనవరి 5 6 7 తేదీల్లో హైదరాబాద్ మోక్షగుండ విశ్వేశ్వరయ్య భవన్ లో జరుగుతాయని పెద్ద సంఖ్యలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతి విద్యామందిర్ లో ఘనంగా బాలల దినోత్సవం...



**అగ్నిధార న్యూస్, భీమారం మండలం, నవంబర్ 14:** జగిత్యాల జిల్లా భీమారం మండలం మన్నేగూడెం గ్రామంలోనిశ్రీ సరస్వతి విద్యామందిర్ పాఠశాలలో లో పండిత్ జవహర్ లాల్ నెహ్రూ పుట్టినరోజు దినోత్సవాన్ని గురువారం రోజున ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండంట్, ప్రిన్సిపాల్ జగన్, పరంధామ్ మాట్లాడుతూ రాబోయే ముందురోజుల్లో పిల్లలు భావిభారత పౌరులు కాబట్టి వారికి ప్రైమరీ నుండే క్రమశిక్షణ వారికి నేర్పాలి, దేశం,దేశభక్తి గురించి తెలియచేయాలి అని అన్నారు.విద్యార్థులు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు గా విద్యార్థులకు పాఠాలు చెప్పారు.తరువాత పిల్లలతో సాంస్కృతిక కార్యక్రమం లు ఆట పాటలతో చాలా సంతోషంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయ బృందం రేఖ, కవిత, అంజలి, రాజేశ్వరి, మౌనిక, వసంత, సుస్మా, కవిత, గౌతమి, సునీత, శంకర్ ,రాజు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బాలల దినోత్సవం సందర్భంగా ఆర్ట్ ఎగ్జిబిషన్



## పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ

**అగ్నిధారన్యూస్ సుల్తానాబాద్,నవంబర్-** సుల్తానాబాద్ పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా ఆర్ట్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లలు ఉత్సాహంగా విభిన్నమైన పెయింటింగ్స్ వేసి వారి కళా నైపుణ్యాన్ని ప్రదర్శించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ, పిల్లల్లో దాగి ఉన్న కళా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకే ఈ ఆర్ట్ ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని నిర్వహించామని, పిల్లలు చాలా అద్భుతమైన పెయింటింగ్స్ వేశారని అన్నారు. పిల్లలందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని:** గోదావరిఖని సంజయ్ నగర్ లోని శ్రీ చైతన్య పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ ...బాలల హక్కులు, విద్య, పిల్లల సంక్షేమం గురించి అవగాహన పెంచడానికి భారతదేశంలో బాలల దినోత్సవాన్ని నవంబర్ 14న జరుపుకుంటామన్నారు. మన మొదటి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ పుట్టినరోజున ఈ బాలల దినోత్సవాన్ని జరుపుకోవడం విశేషం. నెహ్రూ కూడా పిల్లలపై అత్యంత ప్రేమ ఆప్యాయతలు చూపేవారని, నెహ్రూని పిల్లలందరూ ముద్దుగా చాచానెహ్రూగా ఈయనను పిలిచేవారు. మొదటగా నెహ్రూ ఆధ్వర్యంలోనే 1954వ సంవత్సరంలో మొదటిసారిగా బాలల దినోత్సవం జరిగిందన్నారు. నెహ్రూ పిల్లల విద్యాభివృద్ధికి సంక్షేమానికి కృషి చేశారని ఆయన్ని కొనియాడారు. ఈ సందర్భంగా పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలలో భాగంగా విద్యార్థులు నృత్య ప్రదర్శనలు, గానం మరియు ఇతర కార్యక్రమాలతో అలరించారు. అంతేకాకుండా ఉపాధ్యాయులు కూడా పాటలు, ఉపన్యాసాలతో విద్యార్థులని ఆనందపరిచారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం అరవింద్ రెడ్డి,కోఆర్డినేటర్ నాగరాజు,ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ పదో తరగతి పరీక్ష రుసుము చెల్లింపు తేదీలు ఖరారు

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** పదో తరగతి పరీక్ష రుసుం చెల్లింపు తేదీలను తెలంగాణ ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకులు గురువారం వెల్లడించారు.ఎలాంటి ఆలస్య రుసుం లేకుండా ఈ నెల 18 వరకు చెల్లించుకునేందుకు గడువు ఇచ్చారు. ఆ తర్వాత రూ.50 ఆలస్య రుసుంతో డిసెంబర్ 2 వరకు చెల్లించేందుకు అవకాశం కల్పించారు. రూ. 200 ఆలస్య రుసుంతో డిసెంబర్ 12 వరకు, రూ.500 ఆలస్య రుసుంతో డిసెంబర్ 21 వరకు చెల్లించుకోవచ్చని సంచాలకులు ప్రకటనలో పేర్కొన్నారు.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

**అగ్నిధారన్యూస్ మహమ్మదాబాద్ :** మహమ్మదాబ ాద్: విద్యార్థులు క్రమశిక్షణ పట్టుదలతో చదివి ఉన్నత విద్యను అభ్యసించాలని విద్యార్థులు ఉన్నత స్థానాలకు వెళ్లి ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను సక్రమంగా విని 10వ తరగతి విద్యార్థులు పది పరీక్షల్లో 10/10 సాధించిపాఠశాలలను జిల్లాలో ముందంజలో ఉంచి 100%ఉత్తీర్ణత సాధించాలని నంచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేందర్ రెడ్డి అన్నారు. గురువారం మహమ్మదాబాద్ మండలంలోని నంచర్ల ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతిరోజు ఉపాధ్యాయులు నిర్వర్తించే బాధ్యతలను విద్యార్థులు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సురేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులుగా బోధించడం వలన వారిలో క్రమశిక్షణ,సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలుపెంపొందించబడతాయని చెప్పారు. ఉత్తమంగా బోధించిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బహుమతులు అందించడం జరిగింది. స్వయం పరిపాలన దినోత్సవం కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారగా ఈ కార్యక్రమంలో కలెక్టర్ గా ఆస్మిన్ బేగం, డీఈఓగా నిఖిల్,ప్రధానో పాధ్యాయులుగా శ్రావణి, ఎంఈఓగా అయేషా సిద్దికా డిప్యూటీ డీఈవోగా డి.శివకుమార్, ఉపాధ్యాయు లు,పిఈటిలు, అటెండర్లుగా 52 మంది విద్యార్థులు విధులు నిర్వర్తించారు.ఈ కార్యక్రమానికి సభ వ్యాఖ్యాతలుగా విద్యార్థులు జే.సుమాశ్రీ, యం.చరన్ వ్యవహరిం చినారు. కార్యక్రమంలో నంచర్ల జిల్లా పరిషత్




ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు వీరేశలింగం, ఎస్. వెంకటేశ్వర్లు, ఎ.చెన్నప్ప ఉజ్వల, అంజిలయ్య, శ్రీనయ్య,షాభనాబేగం, స్వరూప రాణి,పిఈటి అబ్దుల్లాబీన్ అహ్మద్ ,రికార్డ్ అసిస్టెంట్ బాలమణి,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి హై స్కూల్ లో బాలల దినోత్సవ వేడుకలు




**అగ్ని ధారా న్యూస్. మందమర్రి: నవంబర్ 14. :** బాలల దినోత్సవం సందర్భంగా.. సింగరేణి పాఠశాలలో జవహర్ లాల్ నెహ్రూ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా,పాఠశాల కరస్పాండెంట్ ఎస్.శ్యాంసుందర్ హాజరయ్యారు. ఈ ఉత్సవాల్లో భాగంగా పిల్లల కోసం ఫ్యాషన్ డ్రెస్ కాంపిటీషన్ నిర్వహించారు. ఈ పోటీలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు, ఇతర ఆటల పోటీల లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# మందమర్రి పట్టణములో .. ఆయుర్వేద వైద్య శిబిరం

**అగ్ని ధారా న్యూస్. మందమర్రి: నవంబర్ 14.:** ఆదివారం 17.11.2024 రోజున ఉదయం 10:00 గంటల నుండి, సాయంత్రం 6:00 గంటల వరకు, మందమర్రి లోనీ సి ఈ ఆర్ క్లబ్ లో.. డాక్టర్ విశ్వనాథ మహర్షి (మాతా రిసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద, హైదరాబాద్) ఆధ్వర్యంలో.. ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించబడును.

కావున ఈ వైద్య శిబిరానికి ఇంతకు ముందు హాజరైన వారు ఇప్పుడు కొత్తగా వైద్యం కోసం వచ్చే వారు అందరూ హాజరై ఈ అవకాశమును ఉపయోగించుకోగలరు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**అగ్ని ధార న్యూస్. (మందమర్రి) నవంబర్ 14:** మందమర్రి మండలంలోనీ, సారంగపల్లి లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారంనాడు, చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలోనే విక్రయించాలని సూచించారు. సన్నరకం 'గ్రేడ్ ఏ' వరి ధాన్యానికి, క్వింటల్ కి ప్రభుత్వం 500 రూ.బోనస్ చెల్లిస్తుంది,అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రభుత్వ విప్,నల్లాల ఓదెలు, మండల ప్రజాప్రతినిధులు,సహకార సంఘం చైర్మన్, డైరెక్టర్స్,మండల వ్యవసాయ అధికారులు,పార్టీ కార్యకర్తలు,సోషల్ మీడియా వారియర్స్ ,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో బాలల దినోత్సవ వేడుకలు



**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి / గోదావరిఖని :**రోజు బాలల దినత్సవాన్ని పురస్కరించుకొని .సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన సమావేశనికి ముఖ్యతిది గా కొండ రవి యాదవ్ గాయకులు, సామాజిక సేవకులు హాజరై మాట్లాడుతూ... సామాజిక పాటలు మరియు దేశ భక్తి గీతాలు,పాడుతూ.విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు అనంతరం కళాశాల ప్రిన్సిపల్ నరసింహ. మరియు ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి ప్రభాకర్ కళాశాల అధ్యాపక బృదం. విద్యార్థులు.కొండ రవి యాదవును మెమోంటో శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మృత్యువుతో పోరాడి ఓడిన ఏగోళపు నర్సయ్య గౌడ్



**అగ్నిధార న్యూస్ కామన్పూర్ :** పెంచికల్ పేట్ గ్రామంలో గీత కార్మికుడిగా కల్లు గిస్తూ తేదీ: 21-10-2024 రోజున ఈత చెట్టు పైనుండి క్రిందపడి కరీంనగర్ ప్రయివేట్ హాస్పిటల్ లో ఆరోజు నుండి చికిత్స పొందుతూ గురువారం తుదిశ్వాస విడిచారు. నర్సయ్య మృతిపాట్ల పెంచికల్ పెట్ గౌడ్ సంఘం అధ్యక్షుడు బైరీ అంజయ్య గౌడ్ తో పాటు గౌడ సంఘం సభ్యులు తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం నుండి వారి కుటుంబానికి చేయూత ఇవ్వాలని కోరుతున్నారు..

# బొగ్గు నాణ్యత వారోత్సవాలు- 2024






**అగ్ని ధార న్యూస్. (మందమర్రి) నవంబర్ 14. :** గురువార%శీ% రోజున, మందమర్రి ఏరియ జనరల్ మేనేజర్ కార్యాలయంలో.. బొగ్గు నాణ్యత వారోత్సవాలు-2024 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇన్చార్జి జనరల్ మేనేజర్ విజయ్ ప్రసాద్,హాజరై జెండా ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ఈ బొగ్గు నాణ్యత వారోత్సవాలు తేది (తేది:14.11.2024 నుండి తేది:20.11.2024 వరకు) నిర్వహించడం జరుగుతుందని అన్నారు.మన సంస్థ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎన్.బలరాం (ఐ.ఆర్.ఎస్) సారథ్యంలో మన సింగరేణి సంస్థ దక్షిణ భారత దేశంలోనే అగ్రగామి బొగ్గు ఉత్పత్తి సంస్థగా దేశంలోని వివిధ సంస్థలకు ముఖ్యంగా విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు న్యాయమైన బొగ్గును గత 134 సంవత్సరాలుగా సరఫరా చేస్తూ మన దేశ ఆర్థిక ప్రగతి లో సుస్థిర స్థానం సంపాదించుకున్నది. ప్రస్తుత పోటీ మార్కెట్లో ఇతర బొగ్గు సంస్థలకు దీటుగా.. సింగరేణి సంస్థ కూడా తన బొగ్గు నాణ్యత ప్రమాణాలను మరింతగా పెంచుకోవలసిన అవసరం ఎంతో ఉందని,ఏ సంస్థకైనా దాని మనుగడ, పురోభివృద్ధి ఆ సంస్థ ఉత్పత్తి ఉత్పాదకతలతో పాటు,ఉత్పత్తి అయిన వస్తు నాణ్యత పై ఆధారపడి ఉంటుందని అన్నారు. విద్యుత్ రంగంలో సంభవించిన మార్పుల ఫలితంగా నేడు యావత్ భారతదేశం ఒకే పంపిణీ వ్యవస్థ కిందకు రావడం జరిగిందని అందువలన తక్కువ ధరకు విద్యుత్ ఉత్పత్తి చేసే సంస్థలకే ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, కావున మన నుంచి బొగ్గును సమకూర్చుకునే విద్యుత్ సంస్థలు తీవ్రమైన పోటీని ఎదుర్కొంటున్నామని విద్యుత్ సంస్థల పురోగతి మనం సరఫరా చేసే నాణ్యమైన బొగ్గుపైన ఆధారపడి ఉన్నదని, విషయాన్ని మనం గ్రహించాలని మన వినియోగదారుడి మనుగడ పైనే మన అభివృద్ధి ఆధారపడి ఉన్నదనే విషయం మనం గుర్తుంచుకోవాలని అన్నారు. నాణ్యమైన బొగ్గు ఉత్పత్తికి ప్రతి సింగరేణియుడు తన వంతు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును సరఫరా చేయడం మన కర్తవ్యం గా భావించాలని అప్పుడే మన వినియోగదారులకు సంపూర్ణ విశ్వాసాన్ని కలిగించడం సాధ్యమవుతుంద నే విషయాన్ని మనము గ్రహించాలని అన్నారు. అంతే కాకుండా నాణ్యమైన బొగ్గు సరఫరా ద్వారా.. తక్కువ ధరకే విద్యుత్ ఉత్పాదకత సాధ్యమై తద్వారా వినియోగదారులపై ఆర్థిక భారం తగ్గి లబ్ధి చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.టీ.యూ.సీ మందమర్రి ఏరియ బ్రాంచ్ సెక్రటరి సలేంద్ర సత్యనారాయణ, క్వాలిటీ ఇంచార్జ్ ఆఫీసర్ వెంకటరెడ్డి, ఏ.ఐ.టీ.యు.సీ జి.ఎం కార్యాలయ పిట్ సెక్రటరీ సాంబశివరెడ్డి, డి.వై.పి.ఎం ఎం.డి ఆసిఫ్,అన్ని డిపార్ట్ హుమెంట్ల హెచ్.ఓ.డి లు, జి.ఎం కార్యాలయ సిబ్బంది, క్వాలిటి సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్ర పథకాలను పకడ్బందీగా అమలు చేయాలి






## పెద్దపల్లి ఎంపీ గడ్డ వంశీకృష్ణ.

## నిధులను సమర్థవంతంగా వినియోగించాలి

## విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందేలా చూడాలి.

## సమన్వయ పర్యవేక్షణ కమిటీ సమావేశం నిర్వహణ.




**అగ్నిధారన్యూస్,పెద్దపల్లి, నవంబర్ -14:** పెద్దపల్లి జిల్లాలోని ప్రజలకు కేంద్ర ప్రయోజిత పథకాల ద్వారా అధికంగా లాభం కలిగే విధంగా అధికారులు పని చేయాలని పెద్దపల్లి ఎంపీ గడ్డ వంశీకృష్ణ అన్నారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ అధ్యక్షతన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ , డి.వేణు లతో కలిసి జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం నిర్వహించారు.

దిశ సమావేశంలో ప్రస్తుతం వారి శాఖల పరిధిలో అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాలు, రాబోయే 3 నెలల కాలంలో నిర్దేశించుకున్న లక్ష్యాలు తదితర అంశాల పై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, విద్యుత్ శాఖ,జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా సంక్షేమ అధికారి, జీఏం పరిశ్రమలు, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, రోడ్లు భవనాల శాఖ, ఈఈ హౌసింగ్, మున్సిపల్ కమిషనర్ , పీ.డీ జాతీయ రహదారులు, వ్యవసాయ శాఖ అధికారులు నివేదికలు వివరించారు.

పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ నేషనల్ హెల్త్ మిషన్ కింద వివిధ కార్యక్రమాలకు వచ్చిన నిధులు, వాటి వినియోగం వివరాలను తెలుసుకొని రోగులకు మరింత సమర్థవంతమైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. నేషనల్ హెల్త్ మిషన్ కింద వివిధ కార్యక్రమాల అమలుకు అవసరమైన నిధులు ,ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు తీసుకోవాల్సిన చర్యల ప్రతిపాదనలు అందించాలని అన్నారు. గర్భిణీ మహిళల ఏఎన్సీ రిజిస్ట్రేషన్, మెరుగైన వైద్య చికిత్స అందించాలని అన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించేందుకు చర్యలు తీసుకోవాలని, రెగ్యులర్ గా పాఠశాలలను తనిఖీ చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి కి సూచించారు. పీఎం శ్రీ పథకం కింద 11 పాఠశాలలకు నూతన భవనాలు, సైన్స్ ల్యాబ్ ఏర్పాటుకు 20 కోట్ల నిధులు వచ్చాయని, వీటిని పూర్తిగా వినియోగించాలని ఎంపీ పేర్కొన్నారు. విద్యార్థులను క్రీడల వైపు ప్రోత్సహించాలని అన్నారు. జిల్లాలో ఉన్న 542 ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన కోసం సమగ్ర శిక్ష అభియాన్ లో అందుబాటులో ఉన్న నిధులు వినియోగం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. పాఠశాలలో పిల్లలు చదివేందుకు వసతులు టాయిలెట్లు, బెంచ్, అదనపు రూమ్ ల నిర్మాణం, కంప్యూటర్ విద్య, ఆంగ్ల పరిజ్ఞానం అంది ఎందుకు చర్యలు మొదలగు కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. జిల్లాలో పిల్లలు పోషక లోపాలను తగ్గించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. సుల్తానాబాద్ లో జరిగిన దుర్ఘటనలు మరో మారు జరగకుండా చూడాలని, చైల్డ్ సేఫ్టీ పై విస్తృతంగా ప్రచారం చేయాలని ఎంపీ ఆదేశించారు. జిల్లాలో గ్యాస్ కనెక్షన్ లేని కుటుంబాలు ఏవైనా ఉంటే వారికి ప్రధానమంత్రి ఉజ్వల పథకం కింద కనెక్షన్ అందించేలా చర్యలు తీసుకోవాలని ఎంపీ అధికారులకు సూచించారు. డిఎంఎఫ్టి నిధులకు సంబంధించి కమిటీ ఏర్పాటు చేయాలని అధికారులకు తెలిపారు. జిల్లాలో వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాల కింద చేపట్టిన రోడ్లు, బ్రిడ్జిల నిర్మాణ పనుల స్థితిగతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో పెండింగ్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు అవసరమైన మౌలిక వసతులు కల్పించి లబ్ధిదారులకు ఇండ్లు అందించాలని అన్నారు. పరిశ్రమల ప్రోత్సాహానికి తీసుకోవాల్సిన చర్యలు మొదలగు అంశాల పై గణాంకాలతో పక్కా నివేదిక తయారు చేయాలని అన్నారు. జిల్లాలో మంజూరైన మంచిర్యాల వరంగల్ జాతీయ రహదారి నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయాలని, పెండింగ్ భూ సేకరణ పూర్తి చేసి జాతీయ రహదారుల అథారిటీకి అప్పగించాలని అన్నారు. జిల్లాలో చేపట్టే రోడ్డు మరుమ్మత్తు పనులు నాణ్యతతో పకడ్బందీగా చేపట్టాలని ఎంపీ సూచించారు.

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అర్బన్ పి.హెచ్.సిల ద్వారా మెరుగైన చికిత్సలు అందించేందుకు 15 కోట్ల వరకు అవసరం అవుతాయని, దీని పై ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి నివేదిక అందించామని అన్నారు. జిల్లాలో నూతనంగా 16 సబ్ సెంటర్ల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, వీటికి టెండర్ల ప్రక్రియ జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఆర్.బి.ఎస్.కే క్రింద 10 బృందాలు ఉన్నాయని, వేరు ప్రతి రోజు పాఠశాలలను సందర్శించి పిల్లల వైద్య స్థితిగతులను పరీక్షిస్తారని , ప్రతి రోజు దాదాపు 120 విద్యార్థుల వైద్య పరీక్షలు జరుగుతాయని అన్నారు.టీబి నియంత్రణ కోసం అధికంగా శాంపిల్స్ సేకరించి పరీక్షిస్తున్నామని, పాజిటివ్ వచ్చిన వారికి సకాలంలో చికిత్స అందిస్తున్నామని అన్నారు. రామగుండం జనరల్ ఆసుపత్రి బలోపేతం చేశామని అన్నారు. జిల్లాలో జరిగే ప్రతి డెలివరీ ట్రాక్ చేస్తున్నామని, ఆర్తో ఆపరేషన్లు సైతం అధికంగా మన దగ్గర జరుగుతున్నాయని తెలిపారు. విద్యుత్ శాఖకు సంబంధించి నూతన కనెక్షన్లు విద్యుత్ స్తంభాల మార్పు, మొదలగు సేవలు వినియోగదారులకు సత్వరం లభించేలా చూడాలని అన్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిరాయదులకు త్వరగా స్పందించేలా వ్యవస్థ పని చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో పోషక లోపాలతో ఉన్న పిల్లలను గురించి వారికి అవసరమైన అదనపు పోషకాలతో కూడిన బాలామృతం ప్లస్ తప్పనిసరిగా అందించాలని అన్నారు. జిల్లాలో బాలల హక్కుల పరిరక్షణ కోసం 3 బృందాలు ఏర్పాటు చేసి నిరంతరం అవగాహన కార్యక్రమాలు చేపట్టామని, క్షేత్రస్థాయి నుంచి సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ చైల్డ్ సేఫ్టీ చర్యలు చేపడుతున్నామని అన్నారు. జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా అవుతున్న కోడిగుడ్లు, పాలు ,ఇతర పోషకాహారం వినియోగం నాణ్యతను పరిశీలిస్తూ నివేదిక అందజేయాలని కలెక్టర్ సంబంధిత అధికారిని ఆదేశించారు. జిల్లాలో ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం, ముద్రా రుణాలు, సీఎంఎఫ్ఎంఈ, ముద్రా రుణాలు మొదలగు అంశాల పై ప్రచారం కల్పిస్తూ, అవసరం ఉన్న ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసేలా చూడాలని, రుణాలు పొందేందుకు ఏ దరఖాస్తులు సమర్పించాలి మొదలగు వివరాలను ఆసక్తి గల వారికి తెలియజేయాలని అన్నారు. జిల్లాలోని విద్యాసంస్థలకు సరఫరా చేసే బియ్యం నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలించాలని అధికారులకు సూచించారు. అక్రమ బియ్యం తరలింపు నివారణకు మరింత ఎన్ ఫోర్స్ మెంట్ ఉండాలని అన్నారు. ప్రస్తుతం సన్న రకం ధాన్యం 500 రూపాయలు క్వింటాల్ బోనస్ అందిస్తున్న నేపథ్యంలో మరింత అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో లబ్ధిదారులకు పంపిణీ చేసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల అప్రోచ్ రోడ్, ఇతర మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం దిశా కమిటీ సమావేశం వివరాలను పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పాత్రికేయులకు తెలియజేశారు. గత 10 సంవత్సరాల కాలంలో ఒకే దిశ సమావేశం జరిగిందని, పెద్దపల్లి ప్రాంతం కొంత నిర్లక్ష్యానికి గురైందని, ఈ రోజు అధికారులతో రివ్యూ నిర్వహించి కేంద్ర ప్రభుత్వ పథకాలపై చర్చించి, పెద్దపల్లి ప్రాంతానికి నిధులు తీసుకుని వచ్చే విధంగా ప్రతిపాదనలు తయారు చేస్తున్నామని అన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి దిశ సమావేశం నిర్వహిస్తామని, అభివృద్ధి పనులను ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తూ పెద్దపల్లి ప్రాంతానికి న్యాయం జరిగేలా చూస్తామని అన్నారు. 35 సంవత్సరాల క్రితం కాకా వెంకట్ స్వామి పెద్దపల్లి పార్లమెంటుకు మొదటిసారి ఎంపీ అయ్యారని, నేడు తనకు అవకాశం లభించిందని, కాకా ఆశీర్వాదంతో పెద్దపల్లి ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్ , డి.ఆర్.డి.ఓ. ఆర్. రవీందర్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com